తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 8+4 వెల: 6.50



## లగచర్ల దాడి కేసు:
# కీలక నిందితుడు సురేష్ అరెస్టు

>> ఈక్రమంలో ఇదివరకే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు మరో 25 మందిని అరెస్టు చేసి జైలుకు పంపిచారు.కాగా అధికారులపై దాడి ఘటన కేసులో కీలకంగా మారిన సురేష్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. సురేష్ కోసం పోలీసులు నాలుగు బృంధాలుగా ఏర్పడి హైద్రాబాద్,ముంబాయి, పూణే, కేరళ తదితర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది,అయితే హటాత్తుగా మంగళవారం న్యాయవాదితో కలిసి కోడంగల్ మున్సిఫ్ కోర్టులో లొంగిపోయాడు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాలతో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరుచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో పోలీసులు సురేష్‌ను సంగారెడ్డిలోకి కంది జైలుకు తరలించారు. ఇదిలావుండగా కేసులో మరో ఇద్దరు నిందితులు నేరేళ్ళ హన్మంతు,నీరటి సురేష్‌లను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరుచగా 14రోజుల పాటు రిమాండ్ విధించడంతో వారిని సైతం సంగారెడ్డి కంది జైలుకు తరలించారు.

## రష్యాపై ఉక్రెయిన్ సుదూరశ్రేణి క్షిపణితో దాడి ప్రతిగా రష్యా అణ్వాయుధ దాడికి సమాయత్తం!

**క్యీవ్, నవంబరు 19:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర వెయ్యిరోజులు పూర్తి అయిన రోజున ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రం కానున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి సంబంధించిన ఫైల్‌పై సంతకంచేసిన వెంటనే ఉక్రెయిన్ ఎటిఎసిఎంఎస్ ఖండాంతర క్షిపణిని రష్యాపైకి ప్రయోగించింది. దీనికి ధీటుగా బదులిచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా అణ్వాయుధ వినియోగంకు సంబంధించిన ఫైలుపై సంతకంచేసారు. దీనితో ఇపుడు ఏనిమిషంలో అయినా సరే రష్యా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలతో దాడులుచేసే ప్రమాదం నెలకొంది. ప్రస్తుతం ఉక్రెయిన్‌ప్రయోగించిన క్షిపణి దాడి ఆదేశ సరిహద్దునుంచి 130 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లింది. అయితే ఎటిఎసిఎంఎస్ రష్యా మిలిటరీ స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నప్పటికీ నష్టం వివరాలు రష్యావైపునుంచి వెల్లడికాలేదు. అంతకు ముందు వరకూ ఉక్రెయిన్ తయారీడ్రోన్ క్షిపణులనే ప్రయోగిస్తున్న ఉక్రెయిన్ ఇపుడు అమెరికా అండతో ఒకేసారి దీర్ఘశ్రేణి క్షిపణులు ప్రయోగించింది. ఉక్రెయిన్ ఆర్మీ జనరల్ స్టాఫ్ ఈ ప్రయోగాన్ని కూడా ధృవీకరించారు.



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్, డి. సిఎం భట్టి తదితరులు


హన్మకొండలో మంగళవారం జరిగిన ఇందిర మహిళాశక్తి విజయోత్సవ సభకు హాజరైన ప్రజలు

# ఇది ఆడబిడ్డల ప్రభుత్వం

>> గెలిపించుకున్నం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా మహిళా అధికారి ఉన్నారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. టాటా బిర్లాలను తలదన్నేల రాష్ట్రంలో ఆడబిడ్డలను వ్యాపారస్తులుగా ప్రభుత్వం తీర్చిదిద్దబోతోంది అన్నారు.మేం నిర్మిస్తే మీరు వచ్చి కొబ్బరి కాయ కొడుతున్నారని ఒకాయన మాట్లాడుతుండు, కాళోజీ కళాక్షేత్రం పదేళ్లుగా పూర్తి చేయనప్పుడే మీ బుద్ధి బయటపడింది, మీరు పూర్తిచేయలేదు కాబట్టే.. మేం కాళోజీ కళాక్షేత్రంను పూర్తి చేసాం అని అన్నారు. వరంగల్ గడ్డపై రైతు డిక్లరేషన్ తో తెలంగాణలో కాంగ్రెస్ రూపురేఖలు మారిపోయాయి అని ఓరుగల్లు పోరాటంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. పనిచేసే వారి కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దు.. వచ్చేసారి డిపాజిట్లు కూడా దక్కవు. వరంగల్‌ను హైదరాబాద్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని అన్నారు.చారిత్రాత్మక వరంగల్‌నగరాన్ని హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు ఆరువేల కోట్లు కేటాయించించాం అని వరంగల్ అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్లే. వరగంల్‌ను అభివృద్ధిచేసే వరకు నిద్రపోయేది లేదని అన్నారు. మీరు కుట్రలు, కుతంత్రాలు చేయొచ్చు.. మీ కుట్రలను గుర్తించి ఊచలు లెక్కబెట్టిస్తాం అని అన్నారు...కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డిస్ట్రాంగ్ కౌంటర్‌పదినెలల్లో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారని ఒకాయన మాట్లాడుతుండు. పది నెలల్లో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛను పొందారు. అదానీ, అంబానీలకే పరిమితమైన సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే స్థాయికి మహిళలు ఎదుగుతున్నారు. పది నెలల్లో ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందారు.. రూ.500లకే ఆడబిడ్డలు గ్యాస్ సిలిండర్ పొందారు దేశంలో ఎక్కడైనా రూ.500.లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారా? దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతోంది.రాష్ట్రాన్ని కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నారు..కేసీఆర్... మీరు ఫామ్ హౌసులోనే ఉండండి... కావలసినవి అక్కడికే పంపిస్తా.. పదినెలల్లో మీ ఇంట్లో నలుగురు ఉద్యోగం కోల్పోయారు తప్ప ఇంకేమీ కాలేదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసాం అని అన్నారు.22లక్షల రైతు కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానిది అని ఆనాడు భద్రకాళీ, సమ్మక్క సారక్క అమ్మవార్ల సాక్షిగా చెప్పా.. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి తీరుతామని..మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని అన్నారు. ఈ వేదికగా మాట ఇస్తున్నా... మిగిలిన అందరికీ రుణమాఫీ చేసే బాధ్యత మాది. మాట ఇస్తే తల తెగిపడినా మడమ తిప్పని నైజం కాంగ్రెస్ ది, కనీసం మీకు మమ్మల్ని అభినందించే మనసు లేదు కానీ.. శాపనార్థాలు పెడుతుంద్రు.. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన వ్యక్తి కేసీఆర్ అన్నారు.రాష్ట్రంలో 66 లక్షల 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారుదేశంలో ఎక్కడా ఇంత వరకు ఏ రాష్ట్రంలో ఈ స్థాయిలో వరి ధాన్యం పండిచలేదు..నీ దుఃఖం ఏందో.. నీ బాధ ఏందో అసెంబ్లీకి రా.. చర్చ పెడదాం..రా ప్రజాల్లోకి... వచ్చి మాట్లాడు... నువ్ లేవనెత్తిన అంశాలు సహేతుకమైతే సరిచేసుకుంటాం అని అహ్వానం పంపారు.ఆయన రాడట కానీ ,ఇద్దరు చిల్లర గాళ్లను రోడ్డుపైకి వదిలిండు..కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వం.. రాసి పెట్టుకోండి.. కేసీఆర్ కాస్కో చూద్దాం.ఫామ్ హౌస్ లో పడుకుంటే నీ గురించి తేవడనుకోకు.. నాకు ముందు తెలుసు.. వెనక తెలుసు..మళ్లీ చెబుతున్నా.... రా బయటకు... అని కె సి ఆర్ కు పిలుపు ఇచ్చారు. కిషన్ రెడ్డికి సీఎం కౌంటర్‌కేటీఆర్ మాట్లాడగానే రెండోరోజు కిషన్ రెడ్డి మాట్లాడుతడు..సోనియమ్మకు గులాం అని కిషన్ రెడ్డి మాట్లాడుతుండుఅరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియమ్మ. అని సోనియమ్మ మా అమ్మ.. నాలుగుకోట్ల తెలంగాణ బిడ్డలకు ఆమె అమ్మ..అలాంటి ఆ తల్లి కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన చల్లుకోవడానికి కూడా మేం సిద్ధం...ఇది మాకు అవమానం కాదు.. ఆత్మ గౌరవం అన్నారు.ఆ తల్లి లేకుంటే తెలంగాణ ఉండేది కాదు.. కిషన్ రెడ్డి సోనియమ్మ కాళ్లు కడిగి నెత్తిమీద చల్లుకుంటే.. మోదీకి ఊడిగం చేసిన పాపం కొంతైనా తగ్గుతుందిఅని అన్నారు తెలంగాణను అపహాస్యం చేసిన తెలంగాణ ద్రోహి మోదీ.ఆయనకు గులాంగా మారిన నీకు తెలంగాణలో ఉండే అర్హత లేదు అని అన్నారు.నీకు ఉద్యోగం ఇచ్చింది సికింద్రాబాద్ ప్రజలు.. ఆ ప్రజలకు కృతజ్ఞతగా ఉండు.. మోదీకి కాదు.. అని అన్నారు.

## జి-20 లీడర్లతో ప్రధాని మోడీ భేటీ

>> మెలోని ఇతర మంత్రులతో కలిసి చర్చలుజరిపారు.ఇటలీప్రధానితో భేటీ కావడం రెండోసారి. గతంలో పుగ్లియాలోజరిగిన జి7 దేశాలసదస్సుకు కూడా ప్రధానిమోడీ హాజరయ్యారు. అలాగే జి20 సదస్సులోనే ఇండోనేసియా ప్రధాని ప్రబోవో సుబియాంతోతోకూడా భేటీ అయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ధృఢపరుచుకోవాలని ఇరువురు ఆకాంక్షించారు.
పోర్చుగల్‌ప్రధాని లూయిస్ మోటెనెగ్రోను కూడా కలిసి ఇరుదేశాలమధ్య ఉన్న సంబంధాలనుప్రధానిమోడీ సమీక్షించారు. అన్నింటికంటే ముఖ్యంగా నార్వే ప్రధానమంత్రి జోనాస్ గార్ స్టోర్‌తో జరిగిన భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.
యూరోపియన్ స్వేఛ్ఛా వాణిజ్యసంఘం ప్రతినిధులతో భేటీ, వాణిజ్యం, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలను సమీక్షించారు. అలాగే ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసుకోవాలని ఇరువురునేతలు నిర్ణయించుకున్నారు. ఇదే సదస్సుసందర్భంగా ప్రధాని అర్జంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, చిలీ అధనయక్షుడు గాబ్రియెల్ బోరిక్‌లను కూడా కలుసుకుని చర్చలుజరిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల భారం అపార్ట్‌మెంట్‌వాసులపైనా?

>> దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవటమేమిటనీ ప్రశ్నించారు. విద్యుత్ ట్రాన్ ఫార్మర్ల విషయంలో ప్రజలపై ఎలాంటి భారం మోపకుండా వాటిని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడు లేని ఇలాంటి నిబంధన ఇప్పుడే ఎందుకు తీసుకొచ్చారంటూ నిలదీశారు. విద్యుత్ వినియోగం పెరిగితే ఆ భారం ప్రజలపై వేసే ఆలోచన చేయటమంటే...భవిష్యత్ లో వినియోగం కూడా పెరిగిందంటూ పైప్ లైన్లు, రోడ్లను కూడా ప్రజలనే వేసుకోమంటారా అని ప్రశ్నించారు. పెరిగిన అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని రేవంత్ రెడ్డి సర్కార్ మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు. 20 కేవీల విద్యుత్ లోడ్ దాటిన అపార్ట్ మెంట్ లో సొంతంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలంటే ఒక్కో అపార్ట్ మెంట్ కు దాదాపు రూ.3 లక్షలు అవసరమవుతాయని కేటీఆర్ చెప్పారు. అంటే ఒక్కో కుటుంబంపై రూ.30 నుంచి రూ. 50 వేలు భారం వేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అంటే మొత్తం హైదరాబాద్‌లో 20 కేవీ పైగా విద్యుత్ వినియోగం చేసే అపార్ట్ మెంట్‌లలో కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటే ప్రజలపై రూ. 300 కోట్ల భారం పడుతుందని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్...ఇప్పుడు ప్రజల జేబులకు రూ. 300 కోట్లు చిల్లు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. విద్యుత్ వినియోగం పెరిగితే అందుకు అనుగుణంగా ప్రజలు విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. పెరిగిన లోడ్ కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం ఆ భారాన్ని ప్రజలపై వేయటమేటనీ కేటీఆర్ ప్రశ్నించారు. పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతోనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వినియోగం పెరిగితే దానికి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యల నుంచి ప్రభుత్వం తప్పించుకోవటమంటే అంతకన్నా సిగ్గు పడాల్సిన విషయం మరొకటి లేదన్నారు. భవిష్యత్ లో రహదారు వినియోగం, నీళ్ల వినియోగం, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వినియోగం పెరిగితే ఆ భారం కూడా ప్రజలపైనే వేస్తారా అని ప్రశ్నించారు. అలా అయితే ఇంకా ప్రభుత్వాలు ఉండి ఏం లాభమని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన బాధ్యత ప్రభుత్వానిదేనన్న విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయకుండానే అనుమతించిన అధికారులను, వాటిని అమ్మిన బిల్డర్లను వదిలేసి ఇప్పుడు అపార్ట్ మెంట్ వాసులపై భారంమోపుతారా అని మండిపడ్డారు. ఎవరో చేసిన తప్పునకు మధ్య తరగతి ప్రజల జేబులకు చిల్లు పెట్టే ఆలోచన మానుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి వెంటనే ఈ అంశంపై స్పందించాలని కేటీఆర్ కోరారు. ప్రజలపై భారాన్ని మోపే నిర్ణయాన్ని తీసుకోకపోతే బాధిత ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 19/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 586151
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
07087 16683 40022 42276 44252
52956 77895 82272 87402 94566
4th Prize Rs.200/-
0589 1866 3033 5325 5659
7650 7828 8586 8892 8968
5th Prize Rs.100/-
0676 2439 2540 3177 4262
4314 4631 7619 9014 9628
6th Prize Rs.50/-
0181 2116 3736 5315 6940 8919
0308 2160 3997 5678 7014 8969
0309 2188 4056 5724 7017 8981
0310 2255 4085 5814 7075 9058
0336 2326 4387 5858 7106 9129
0574 2868 4393 6137 7117 9304
0733 2893 4442 6275 7169 9364
0766 2981 4443 6378 7214 9411
0956 3017 4460 6388 7272 9437
1046 3153 4505 6433 7279 9451
1096 3230 4679 6543 7416 9465
1327 3286 4723 6585 7711 9716
1367 3377 5029 6747 8202 9777
1384 3386 5040 6809 8322 9819
1590 3458 5133 6815 8384 9893
1644 3661 5173 6863 8547
1808 3666 5193 6869 8584

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374983
2nd Prize Rs.7000/- 03118
3rd Prize Rs.3500/-
16051 17223 37872 51873 53395
58434 70616 71158 92057 98457
4th Prize Rs.200/-
0591 0771 0956 1757 3053
3710 4043 4291 8697 9789
5th Prize Rs.100/-
0661 1109 1728 3028 3966
5973 6480 8665 8914 9887
6th Prize Rs.50/-
0044 1737 3960 5021 6486 8004
0071 1908 3981 5226 6659 8197
0292 1999 4003 5301 6694 8327
0810 2087 4039 5466 6794 8408
0919 2112 4065 5525 6888 8613
0964 2243 4259 5570 6906 8769
1044 2375 4312 5834 7048 8967
1175 2410 4338 5850 7157 9031
1188 2430 4351 5877 7228 9364
1238 2495 4402 5936 7321 9543
1378 2939 4570 6036 7443 9851
1387 2955 4668 6041 7550 9883
1484 3056 4753 6206 7576 9979
1491 3082 4830 6316 7665 9989
1509 3131 4856 6329 7828 9994
1647 3368 4877 6366 7848
1681 3766 4997 6367 7922

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 479105
2nd Prize Rs.7000/- 06030
3rd Prize Rs.3500/-
19440 29586 33468 52721 63569
63891 71885 92567 94239 98291
4th Prize Rs.200/-
0316 0691 1076 2818 2846
3399 5942 6822 6967 9687
5th Prize Rs.100/-
0561 4476 5051 5232 5482
6693 7235 8534 9033 9843
6th Prize Rs.50/-
0047 1522 3356 4616 6646 8398
0165 1526 3404 4630 6729 8476
0328 1753 3422 4675 6754 8642
0392 2095 3467 4760 6801 8870
0451 2130 3469 4802 6845 8929
0494 2179 3499 5350 7027 9034
0505 2362 3665 5450 7093 9116
0682 2410 3686 5508 7128 9216
0769 2642 3765 5740 7144 9380
0782 2655 3983 5760 7254 9396
0858 2777 3989 5789 7576 9487
1000 2820 4108 5892 7737 9630
1016 2873 4463 5918 7857 9785
1113 2948 4499 5955 7871 9916
1115 2958 4581 6085 8049 9942
1287 3214 4582 6375 8169
1461 3309 4592 6448 8210

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 562992
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
06409 18440 23135 47363 67254
67559 69891 87913 91314 98634
4th Prize Rs.200/-
0489 2504 2710 3112 3841
6904 7581 8458 9312 9419
5th Prize Rs.100/-
2993 3002 3536 3756 4397
4422 4586 6549 8604 9814
6th Prize Rs.50/-
0010 1468 2982 5134 6797 8554
0369 1490 3055 5139 6979 8689
0485 1559 3592 5223 7141 8704
0596 1672 3593 5363 7166 8709
0607 1984 3667 5391 7297 8803
0676 2045 3985 5510 7467 9097
0756 2054 4014 5590 7548 9251
0840 2242 4020 5606 7654 9266
0881 2317 4164 5822 7725 9350
0903 2440 4400 5948 7758 9603
0950 2545 4455 6096 7794 9769
1084 2595 4503 6189 8027 9799
1310 2638 4673 6384 8160 9965
1344 2657 4757 6438 8276 9974
1425 2689 5005 6557 8279 9997
1433 2769 5089 6631 8342
1461 2799 5129 6701 8367

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 511751
2nd Prize Rs.7000/- 93216
3rd Prize Rs.3500/-
11590 54054 57647 64174 69940
71791 78181 84231 92070 99655
4th Prize Rs.200/-
0691 3778 4313 4469 4833
6053 6589 7097 7346 9469
5th Prize Rs.100/-
0309 1268 4356 4670 8702
9182 9226 9278 9430 9440
6th Prize Rs.50/-
0025 1877 2909 5074 6501 8332
0684 2010 3024 5232 6550 8345
0786 2125 3079 5344 6577 8356
0808 2153 3249 5476 6711 8419
0862 2169 3260 5477 6816 8537
1002 2293 3601 5614 6986 8731
1088 2335 3788 5622 7036 8977
1098 2348 4190 5754 7056 9116
1242 2361 4261 5927 7246 9334
1324 2371 4301 5962 7381 9638
1459 2378 4462 6062 7649 9699
1468 2489 4468 6120 7818 9718
1543 2563 4471 6153 7853 9735
1671 2678 4614 6235 7864 9739
1673 2709 4628 6281 7989 9899
1686 2787 4757 6329 8015
1687 2903 4935 6365 8309

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734351
2nd Prize Rs.7000/- 30529
3rd Prize Rs.3500/-
00953 13388 15245 30952 32106
37678 53528 82777 84982 91052
4th Prize Rs.200/-
0502 0682 1204 1550 2068
3033 5585 7806 7952 8677
5th Prize Rs.100/-
0555 1830 1856 2622 3828
4779 5966 7547 9089 9827
6th Prize Rs.50/-
0118 2055 3993 5441 7008 8301
0230 2059 4030 5505 7093 8342
0269 2090 4159 5629 7155 8452
0333 2280 4202 5671 7222 8539
0664 2373 4235 5937 7272 8553
0854 2665 4369 6048 7283 9039
1031 2710 4395 6074 7292 9273
1047 2850 4543 6163 7301 9276
1125 3046 4750 6170 7505 9427
1135 3086 4920 6181 7554 9603
1185 3143 5049 6224 7641 9649
1286 3184 5136 6283 7721 9659
1420 3222 5173 6341 7743 9775
1572 3284 5199 6718 7941 9909
1584 3427 5292 6873 7992 9947
1639 3721 5319 6895 8107
1822 3776 5359 6933 8294

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 367808
2nd Prize Rs.7000/- 60079
3rd Prize Rs.3500/-
03341 39627 50331 58798 58860
60655 65410 88089 89060 99763
4th Prize Rs.200/-
0727 2147 4251 4271 6610
7561 7574 8155 9080 9892
5th Prize Rs.100/-
0954 3387 3590 3647 3944
4363 5575 6972 7030 7388
6th Prize Rs.50/-
0016 1697 3201 4758 6141 7971
0085 1844 3217 4814 6196 8041
0122 1955 3247 4821 6296 8145
0152 1963 3430 4843 6557 8291
0213 2109 3559 4969 6676 8430
0272 2227 3693 4994 6698 8474
0399 2317 3818 5081 6779 8505
0557 2342 3861 5182 6826 8591
0565 2393 3862 5255 6893 8848
0608 2395 3900 5259 6965 9095
0743 2493 4123 5543 7055 9264
0847 2805 4334 5544 7316 9438
0956 2814 4393 5665 7537 9520
1115 2922 4394 5784 7612 9801
1381 2931 4521 5793 7789 9921
1499 3016 4571 6108 7821
1508 3147 4627 6115 7913

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 362232
2nd Prize Rs.7000/- 56345
3rd Prize Rs.3500/-
18087 18797 32741 40333 47634
58523 63148 83186 87375 98680
4th Prize Rs.200/-
0990 2052 4038 6373 6459
8038 8284 8405 9588 9686
5th Prize Rs.100/-
1137 3034 5450 5787 5807
7273 8040 9160 9360 9713
6th Prize Rs.50/-
0080 1823 3565 4712 6226 7941
0122 2223 3592 4782 6356 8016
0220 2522 3859 4860 6445 8018
0305 2526 3956 4912 6506 8080
0399 2570 3962 4967 6661 8129
0499 2585 4005 4995 6672 8154
0750 2586 4140 5264 6793 8234
0960 2587 4234 5605 6940 8352
1120 2593 4265 5706 7062 8386
1187 2598 4271 5740 7299 8897
1214 2774 4300 5822 7315 8906
1287 3380 4317 5990 7370 9057
1309 3408 4409 6009 7432 9198
1411 3411 4428 6016 7437 9410
1483 3425 4589 6019 7477 9601
1676 3488 4624 6042 7546
1811 3511 4637 6043 7557

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 223762
2nd Prize Rs.7000/- 90536
3rd Prize Rs.3500/-
00021 22527 37339 41274 41489
66270 83993 92460 96316 99763
4th Prize Rs.200/-
0485 2756 5101 5815 6327
6962 8580 8901 9823 9846
5th Prize Rs.100/-
0772 2340 2789 3327 4282
6285 6535 7964 8487 8768
6th Prize Rs.50/-
0000 3019 4820 6195 8123 8966
0115 3264 4835 6210 8209 9070
0333 3359 4862 6391 8235 9082
0467 3580 4931 6517 8241 9115
0554 4026 4985 6635 8304 9143
0765 4102 5009 6781 8373 9312
0959 4193 5027 6919 8395 9356
1349 4317 5289 7185 8488 9483
1400 4495 5467 7316 8508 9506
1423 4524 5582 7497 8516 9574
1665 4566 5648 7532 8594 9605
2075 4574 5852 7560 8660 9677
2214 4613 5999 7570 8685 9813
2277 4621 6009 7778 8710 9874
2374 4764 6045 7799 8748 9910
2489 4769 6052 7883 8816
2864 4814 6124 7986 8819

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 155205
2nd Prize Rs.7000/- 96067
3rd Prize Rs.3500/-
21063 37568 40466 41966 63727
66741 67890 81724 89278 97132
4th Prize Rs.200/-
0023 2048 3297 4900 7061
8258 8734 9100 9378 9423
5th Prize Rs.100/-
1041 3265 4236 5570 6399
7112 7803 8053 9272 9557
6th Prize Rs.50/-
0021 1899 3339 4691 6391 8255
0033 2047 3366 4766 6608 8272
0099 2078 3534 5035 6619 8273
0482 2305 3549 5039 6640 8298
0787 2400 3575 5299 6936 8793
0790 2458 3609 5337 7272 9114
0937 2552 3769 5537 7315 9187
0993 2627 3901 5605 7492 9222
1096 2634 3996 5628 7498 9261
1115 2781 4038 5674 7551 9433
1148 2878 4088 5713 7574 9547
1165 2908 4152 5851 7831 9668
1285 2954 4268 5984 7833 9735
1685 3003 4313 6015 7838 9920
1733 3040 4396 6045 7961 9960
1795 3096 4438 6143 8148
1879 3139 4608 6296 8210

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 169410
2nd Prize Rs.7000/- 82644
3rd Prize Rs.3500/-
14744 25424 36377 36804 47443
58760 69706 71525 82423 93254
4th Prize Rs.200/-
0987 1065 3406 3659 5637
7115 7116 7130 8841 9547
5th Prize Rs.100/-
1858 2594 3220 3231 3533
4426 7122 8286 8627 8852
6th Prize Rs.50/-
0055 1984 3362 4501 6208 8107
0099 2022 3498 4741 6289 8360
0251 2037 3508 4788 6521 8398
0377 2094 3513 5067 6522 8637
0578 2229 3548 5074 6726 8714
0739 2399 3556 5130 6758 8981
0885 2489 3604 5139 6874 9045
0968 2899 3678 5157 7091 9149
1191 2934 3838 5294 7141 9264
1235 2939 3904 5610 7167 9553
1292 3056 3925 5657 7226 9576
1382 3093 3959 5723 7231 9582
1427 3130 3977 5753 7456 9643
1447 3162 4073 5754 7629 9776
1605 3172 4173 5879 7638 9840
1857 3226 4271 5945 7719
1929 3328 4478 5969 7813

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 357283
2nd Prize Rs.7000/- 79613
3rd Prize Rs.3500/-
13164 13817 24582 24701 35895
46814 57638 68247 81659 92560
4th Prize Rs.200/-
0598 1355 1786 2892 5969
6126 6725 7152 7162 8261
5th Prize Rs.100/-
1977 2065 3204 4607 4638
5181 5243 8542 8947 9603
6th Prize Rs.50/-
0124 1657 2929 4973 6802 8566
0138 1732 3020 5139 7022 8571
0194 1789 3050 5207 7056 8689
0205 1797 3247 5226 7263 8924
0350 1805 3271 5304 7285 8987
0463 1807 3556 5338 7291 9057
0495 1823 3630 5682 7317 9217
0625 1921 3927 5733 7457 9605
0729 2168 3985 5824 7698 9644
0896 2266 4426 5858 7996 9666
1161 2309 4467 6003 8094 9702
1197 2354 4555 6116 8193 9712
1212 2533 4593 6246 8215 9757
1326 2550 4611 6319 8295 9784
1356 2571 4801 6387 8297 9918
1407 2757 4860 6398 8418
1621 2837 4947 6691 8537



ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్‌వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ

# ఆ ఇద్దరినీ మాకప్పగించండి
## విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీలకోసం
## బ్రిటన్ ప్రధానికి మోడీ విజ్ఞప్తి

**రియోడిజెనీరో, నవంబరు 19:** జి20 సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్‌చేరుకున్న ప్రధాని పలుదేశాధినేతలతో భేటీ కూడా అయ్యారు. ఈ క్రమంలోబ్రిటన్‌ప్రధాని కీర్‌స్టార్మర్‌తో సమావేశం అయ్యారు. ఆర్థికనేరగాళ్లు విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీలను భారత్‌కు అప్పగించాలనిమోడీ కీర్‌స్టార్మర్‌ను కోరారు. భారత్‌లో తొమ్మిదివేలకోట్లకు బ్యాంకు రుణం ఎగవేసి విజయ్‌మాల్యా దేశం వీడి పారిపోయి లండన్‌లో ఉన్నాడు. 2016లో ఆయన లండన్‌కు పరారయ్యాడు. ఆ తర్వాత పంజాబ్‌నేషనల్ బ్యాంక్‌కునీరవ్‌మోడీ సుమారు రూ.14 వేల కోట్లరుణం ఎగవేసిన ఉదంతం 2018లో వెలుగులోకి వచ్చింది. ఆతడుసైతం ప్రస్తుతం లండన్‌లోనే ఉన్నాడు. ఈకేసును సిబిఐ, ఈడీలు విచారణచేస్తున్నాయి. దర్యాప్తులో నీరవ్ ఆస్తులను కూడా ఈడీ స్వాధీనంచేసుకుంది. ఈ ఇద్దరు ఆర్థికనేరగాల్లను స్వదేశానికిరప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగాప్రయత్నిస్తోంది. నీరవ్‌మోడీ తమదేశంలో నివసిస్తున్నట్లు బ్రిటన్ సర్కారు 2018లో ప్రకటించింది. ఆతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తిచేయగా 2019లో అక్కడిపోలీసులు నీరవ్‌ను అరెస్టుచేసారు. భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్‌ప్రభుత్వం కూడా ఆమోదించింది. దీనితో నీరవ్ అక్కడి కోర్టులో పిటిషన్ దాఖలుచేయగా న్యాయస్థానంకొట్టివేసింది. వీరిని అప్పగించాలంటూ బ్రిటన్‌ప్రధానిని కోరారు. వీరితోపాటు పన్ను ఎగవేత,మనీలాండరింగ్‌ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తి సంజయ్ భండారీనికూడా రప్పించేందుకు ప్రభుత్వం తీవ్రప్రయత్నాలుచేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పంచమి సా.4.50
పునర్వసు మ.2.49
వర్జ్యం : రా.11.04-12.43
దు.11.38-12.23
శుభసమయం: ఉ.6.30-7.20
(2) మ.2.30-3.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో ఆకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. రాజకీయ రంగాల లోనివారికి కొంత అనుకూలం.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కన్య :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

**తుల :** ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఎంత కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. అనుకోని అతిధుల నుండి శుభ వార్తలు అందుకొంటారు.

**మకరం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**మీనం:** వట్టింది బంగారంగా వుంటుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి వెళ్లిన లగచర్ల ఘటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు19:** లగచర్ల ఘటన అంశంరాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి వెళ్లింది. బాధితుల కోసం రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరిన బీఆర్ఎస్ పార్టీ నేతలు. లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలుకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు.లగచర్ల లో బలవంతపు భూ సేకరణ ఘటనను, పోలీసులు చేసిన దాడులను,, లైంగిక దాడి వంటి అంశాలను రాష్ట్రపతి కార్యాలయానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సి,ఎస్టీ,మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం పై భాదితుల పిర్యాదు చేశారు.రాష్ట్రపతి ని కలిసి మా గోడు వినిపించే వరకు ఢిల్లీలోనే ఉంటాం అని గిరిజన మహిళలు పేర్కొన్నారు.

## 'కాగ్' కొత్త చీఫ్‌గా సంజయ్ మూర్తి 21న బాధ్యతలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు19:** కేంద్రంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) పదవిలో తెలుగు అధికారి నియమితులయ్యారు. అమలాపురానికి చెందిన ఐఏఎస్ అధికారి కె.సంజయ్ మూర్తి కాగ్ కొత్త చీఫ్ అయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్ మూర్తిని కాగ్ చీఫ్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. కేంద్ర ఆర్థిక శాఖ దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం కె.సంజయ్ మూర్తి కేంద్ర విద్యాశాఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 21న ఆయన కాగ్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం కాగ్ చీఫ్‌గా ఉన్న గిరీశ్ చంద్ర ముర్ము పదవీకాలం నవంబర్ 20తో ముగియనున్నది. దాంతో కేంద్రం సంజయ్ కుమార్‌ను ఆయన స్థానంలో నియమించింది. సంజయ్ మూర్తి 1964 డిసెంబర్ 24న జన్మించారు. ఆయన అమలాపురం మాజీ ఎంపీ కెఎస్ఆర్ మూర్తి కుమారుడు. 1989లో సివిల్స్‌లో హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ f: fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 8+4 వెల: 6.50

ఆ ఇద్దరినీ మాకప్పగించండి.. బ్రిటన్ ప్రధానికి మోడీ విజ్ఞప్తి 2

'మహా'సంగ్రామానికి పార్టీలు రెడీ 5

# ఇది ఆడబిడ్డల ప్రభుత్వం



హన్మకొండలో కాళోజి కళాక్షేత్రం ప్రారంభించిన సిఎం 7

## హన్మకొండ 'ఇందిరా మహిళాశక్తి' విజయోత్సవ సభలో సిఎం రేవంత్

### టాటా, బిర్లాల స్థాయిలో వారిని కోటీశ్వరులను చేస్తా

### హైదరాబాద్‌కు దీటుగా రూ. 6 వేల కోట్లతో వరంగల్ అభివృద్ధి

### సోనియా కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన చల్లుకుంటాం..

### కెసిఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వం: ముఖ్యమంత్రి

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది అని సి ఏం రేవంత్ రెడ్డి అన్నారు మంగళవారం హన్మకొండ లో జరిగిన ఇందిర మహిళాశక్తి విజయోత్స వసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితం అని అన్నారు. ఈ అడబిడ్డలు మనసు నిండుగా నన్ను ఆశీర్వదించడం వల్లే ఇవాళ ఈ స్థానంలో ఉన్నాననిఓరుగల్లు ఆడబిడ్డలకు మంత్రివర్గంలో ప్రముఖ స్థానం కల్పించాం అన్నారు. పాలకుర్తిలో ఒక రాక్షసుడిని ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరేసింది మన ఆడబిడ్డనే >>2



హన్మకొండలో మంగళవారం జరిగిన ఇందిర మహిళాశక్తి విజయోత్స వసభలో ప్రజలతో కరచాలనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి తదితరులు

## జి-20 లీడర్లతో ప్రధాని మోడీ భేటీ



బ్రెజిల్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ

### వాణిజ్య, రక్షణ ఒప్పందాలపై చర్చలు

**రియోడిజెనీరో, నవంబరు 19:** జి20 సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్‌కు వెళ్లిన ప్రధానిమోడీ సదస్సులో పాల్గొన్న ఇతర అగ్రదేశాధినేతలను కూడా కలుసుకుని వారితో చర్చలుజరిపారు. ఈ భేటీలో భారత్‌తో ఉన్న వ్యూహాత్మ వాణిజ్య,రక్షణ పరస్పర సహకార ఒప్పందాలపై చర్చించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మ్యాక్రాన్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసారు. ప్రధానిమోడీ ఫ్రాన్స్ ప్రధాని మాక్రాన్‌లభేటీ వరుసగా మూడోసారి జరిగింది. వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం మరింత పటిష్టం కావాలని ఈసందర్భంగా ఇరువురు ఒప్పందానికి వచ్చారు. అదేవిధంగా బ్రెజిల్ రాజధానిలోనే ప్రధానిమోడీ ఇటలీ ప్రధాని జార్జియా >>2

## అత్యంత బరువైన ఇస్రో ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి

### ఎలాన్ మస్క్‌తో ఇస్రో తొలి ఒప్పందం సక్సెస్



**శ్రీహరికోట (తడ), నవంబర్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు అతిపెద్ద ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అయితే ఈ ఉపగ్రహం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా ఫ్లోరిడాలోని ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రైవేటు రాకెట్ ఫాల్కన్-9 ద్వారా నింగిలోకి దూసుకెళ్లింది. జిశాట్-20 గాను, జిశాట్-ఎన్2గాను పిలుస్తున్న ఈ ఉపగ్రహం బరువు ఏకంగా 4,700 కిలోలుగా ఉంది. మన బాహుబలి రాకెట్ కూడా ఇంత బరువైన ఉపగ్రహాన్ని మోసుకెళ్లేందుకు సాధ్యం కాని కారణంగా భారత శాస్త్రవేత్తలు స్పేస్ ఎక్స్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. జిశాట్-20 ఉపగ్రహం 14 సంవత్సరాల పాటు దేశానికి సేవలు అందించనుంది. వాణిజ్యపరంగా ఇస్రో, స్పేస్ ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం. ఇది విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఈ కలయిక మరిన్ని భారీ ప్రాజెక్టుల ప్రయోగాలకు దారి ఏర్పడుతున్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ రాకెట్ ప్రయోగించగా, అది 34 నిమిషాలు ప్రయాణించి అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేరుకుంది.

## నర్సింగ్‌లో 4200 సీట్లు ఖాళీ



### తలనొప్పిగా మారిన నూతన నిబంధనలు

### సడలించాలని విద్యార్థుల వేడుకోలు

### ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపులు

**ఖమ్మం, ప్రభాతవార్త:** బీఎస్సీ (నర్సింగ్) సీట్ల భర్తీ ఎన్నడో అంటూ విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో సుమారు 129 నర్సింగ్ కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఆధీనంలో ఉన్నాయి. అన్ని నర్సింగ్ కాలేజీలు కన్వీనర్, మేనేజ్ మెంట్ కేటగిరిల్లో ఈ సంవత్సరం 8 వేల మందికి ప్రవేశం కల్పిస్తున్నాయి. ప్రస్తుతం కన్వీనర్ కేటగిరిలో 3800 సీట్లు భర్తీ కాగా 4200 సీట్లు కన్వీనర్ మేనేజ్మెంట్ కోటాలో ఖాళీగా ఉన్నాయి. ఈ సంవత్సరం నర్సింగ్ కళాశాల ప్రవేశ నిబంధనలను కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ కఠినం అమలు చేయగా అడ్మిషన్లకు చివరి తేదిగా నవంబర్ 25, 2024 నిర్ణయించింది. ఈ విధానం వలన స్థానిక, గ్రామీణ, మారుమూల ప్రాంత పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సిఎంచ ఆరోగ్య మంత్రి, ఉన్నతాధికారులు కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో వెం టనే సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్ ప్రమాణాలపై సమీక్షించి గడిచిన సంవత్సరాలలో మాదిరిగా సడలించి తగు న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థినిలు కోరుతున్నారు. ఈ2024- 2025 విద్యా సంవత్సరంలో కన్వీనర్ కేటగిరిలో ఎంసెట్ పరీక్షలో అర్హత పొంది 54799 కటాఫ్ ర్యాంక్, మేనేజ్మెంట్ కేటగిరికి నీట్ పరీక్షలో మాత్రమే అర్హత పొందాలని కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటి నిర్ణయించి ప్రకటించింది. ఈ నిబందనలు గత సంవత్సరం కంటే కఠినతరంగా మారాయి. గడిచిన సంవత్సరం 2023-2024లో నవంబర్ 08, 2023న ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ అడ్మిషన్ల ప్రమాణాలను సడలించింది. దీని వలన కన్వీనర్ కోటా వారికి ఎంసెల్ 0 ర్యాంక్ వరకు, మేనేజ్‌మెంట్ కోటావారికి నీట్ మరియు ఎంసెట్ పరీక్షలలో0 పర్సెంట్ వారికి అర్హత కల్పించారు. కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వాటిని అమలు చేసి దాదాపు 2వేల సీట్లు భర్తీ చేశారు. విద్యార్థులు గడిచిన సంవత్సరాలలో పాటించిన విధంగా ఈ సంవత్సరం కూడా కన్వీనర్ కోటా వారికి ఎంసెట్ 0 ర్యాంక్ వరకు, మరియు మేనేజ్మెంట్ కోటాలో నీట్ మరియు ఎంసెట్ పరీక్షలో 0 ర్యాంక్ వరకు అర్హత కల్పించాలని, తదుపరి మిగిలిన సీట్లను 12వ తరగతిలో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెకులలో పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో ఎం.ఎస్. 108, తేది 05.09.2024 ప్రకారం ప్రవేశాలు కల్పించి తగు న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థులు కోరుతూ అభ్యర్థిస్తున్నారు.

## చతుర్విధ జల ప్రక్రియ టెక్నాలజీతో మెట్ట ప్రాంతాలకు మేలు

### -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



వికారాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబర్ 19, ప్రభాతవార్త:** చతుర్విద జల ప్రక్రియ టెక్నాలజీతో వికారాబాద్ వంటి మెట్ట ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అభిప్రాయప డ్డారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హ ఎమంతరావు వాటర్ కాన్సెప్ట్-వికారాబాద్ లో నీటి భద్రత, మూసీ నది పునరుజ్జీవనం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వ రరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సునీతారెడ్డి, ప్రముఖ పర్యావరణవేత్త కె.పురు షోత్తంరెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, ట్రస్ట్‌సభ్యులు మర్రిశశీధర్‌రెడ్డి, హౌజింగ్ బోర్డు మాజీ చైర్మన్ కుదుగుంట ప్రభాకర్‌రెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా మెట్ట ప్రాంతమని, వర్షాధార మైనర్ ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు తప్ప మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవని తెలిపారు. జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 5.88 లక్షల ఎకరాలు ఉడగా. ఇందులో ప్రాజెక్టులు, చెరువులు, బోర్లు, బావుల ద్వారా సాగునీటి వసతి లభించేది 1.57 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతుందన్నారు. కేవలం 25 శాతం లోపే సాగు నీరందుతుందని పేర్కొన్నారు. మిగిలిన భూములు వర్షాదారంపైనే ఆధార పడుతాయని అన్నారు. మూసి, ఈసీ, కాగ్నా నదులు ఉన్నా ఇవి చిన్నవి, వర్షాలు కురిసినప్పుడు వానాకాలంలో మాత్రమే నీళ్ళు ప్రవహిస్తాయని, జిల్లాలోని భూములు సారవంతమైనవని, హైదరాబాద్‌కు దగ్గరగాఉండడంతో భూములధరలు కోట్లలో ఉన్నాయని తెలిపారు. కాకతీయుల కాలంలో, నిజాంల హయం లో వ్యవసాయ అభివృద్ధికోసం చెరువుల నిర్మాణం జరిగిందని తెలిపారు. దానితో ఊరుకు చెరువు అ ఎబంధం ఏర్పడిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1311 చెరువులు, కుంటలు ఉన్నాయని, వికారాబాద్ జిల్లాలో వానాకాలంలో 5.88 లక్షల ఎకరాలలో పంటలు సాగు చేస్తే అందులో సాగునీటి సౌకర్యం ఉన్నది 1.57 ఎకరాలకు మాత్రమేనని అన్నారు. మిగిలిన 4.31 లక్షల ఎకరాలు వర్షాధారం పంటలేనని అన్నారు. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురవని సంవత్సరం కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని, ఒక్క ఏడాది వానలు కురవకపోయినా భూగర్భ జలాలు పాతాళానికి తగ్గిపోయి సాగునీరు అందకపోవడంతో పాటు త్రాగునీటికి కూడా కష్టాలు ఉంటాయన్నారు. వికారాబాద్ జిల్లా వర్షాధార ప్రాంతమని, సారవంతమైన భూములు ఉన్నా సరైన సాగునీటి వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత డెబ్బై ఏళ్ళలో ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేసినా పూర్తిగా ఫలితాలు రాలేదని అన్నారు. కృష్ణా, గోదావరి నదులు దూరంగా ఉండడంతో మన వికారాబాద్ ప్రాంతం ఎత్తులో ఉండడంతో సాగునీటిని తీసుకురావడంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి ఈ జిల్లా ముద్దుబిడ్డ అని, వారి హయంలో జిల్లాలో కోటిపల్లి, నందివాగు, సర్పన్ పల్లి వంటి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించారని గుర్తు చేశారు. వారి కృషిని రైతులు ఎప్పటికీ మరువలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి జిల్లాలోని కొంత ప్రాంతానికి నీళ్ళుందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని తెలిపారు. జిల్లా లోని మిగిలిన ప్రాంతాలకు వర్షాకాలంలో కురిసే వాన నీటి సంరక్షణతో జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో కరువును దూరం చేయవచ్చుని, మూసి నది జన్మస్థానం మన జిల్లాలోని అనంతగిరి ఉందని, నీళ్ళు స్వచ్ఛంగా ఉంటాయని, నీటి ప్రవాహం తక్కువగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నగరం దగ్గర నుండి మూసీ ప్రవాహం పెరిగినా, డ్రైనేజీ కలవడంతో మురికి కంపుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను నవంబర్ 3 నుండి కామన్వెల్త్ పార్లమెంట్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఆస్ట్రేలియా వెళ్ళా ని, అక్కడి నుండి స్టడీ టూర్ లో భాగంగా న్యూజిలాండ్, జపాన్, సౌత్ కొరియా వెళ్ళామని పేర్కొన్నారు. సియోల్ నగరం కూడా మన హైదరాబాద్ లాంటిదేనని, అక్కడ హాన్ నది ఉందని, డ్రైనేజీ నీరు కలిసి మురికి కంపుగా ఉండేదట, 2004 లో ప్రభుత్వం హాన్ నది రినోవేషన్ ప్రాజెక్టును చేపట్టి అద్భుతంగా తీర్చిదిద్దిందని తెలిపారు. ఇలాంటి సాంకేతికత సక్సెస్ కావాలంటే రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలని, ఈ విషయంలో ప్రభుత్వంతో పాటుగా తాను వ్యక్తిగతంగా సహకారం అందించడానికి తప్పకుండా ముందుంటా ని ఆయన స్పష్టం చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల భారం అపార్ట్‌మెంట్ వాసులపైనా?

### ప్రజలపై అదనంగా రూ. 300 కోట్ల భారం మోపడం దారుణం: కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** హైదరాబాద్ నగరంలో అదనంగా విద్యుత్ వినియోగం పెరిగిందంటూ దానికి ప్రజలే వ్యక్తిగతంగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలని పెద్ద ఎత్తున జనంపై భారం మోపే ప్రభుత్వ చర్యపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నగరంలోని అపార్ట్‌మెంట్ సముదాయాల్లో విద్యుత్ వినియోగం 20కిలో వాట్ దాటితే ఆయా అపార్ట్‌మెంట్ వాసులు సొంతంగా ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకోవాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ నోటీసులిస్తుండటంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా నిర్వహణ చేతగాక ఈ ప్రభుత్వం ప్రజలపై భారంవేసే తుగ్లక్‌చర్యకు పూనుకుందని ధ్వజమెత్తారు. >>2

## నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

**హన్మకొండ బ్యూరో నవంబరు 19. ప్రభాత వార్త:** రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌరవనీయులు ఎ. రేవంత్ రెడ్డి గారు కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి గారికి పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం ములుగు రోడ్డు లోని ఇండస్ట్రీయల్ ఏరియాలో నూతనంగా నెలకొల్పబడిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ భవనం నుండి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నూతన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తొలి డి.ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సైదులుని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు ఎస్పీ సాయి చైతన్య అభినందించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ లో నూతనంగా నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ముఖ్యముగా వరంగల్, ఖమ్మం కమిషనరేట్ పరిధితో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను నియంత్రణ చేయడంతో పాటు విద్యార్థులకు బాల్యం నుండి మత్తు పదార్థాలపై కల్పించడంతో పాటు, డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు పాల్పడటం ద్వారా జరిగే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించడం జరుగుతుందని.. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక డి. ఎస్పీ, ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లు, ముగ్గురు ఎస్. ఐలు, నాలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఏడుగురు కానిస్టేబుళ్ళు పనిచేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని నార్కోటిక్స్ డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమం ఇన్స్ స్పెక్టరు రవిందర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



మంగళవారం వరంగల్ రీజనల్ కార్యాలయంలో సిబ్బందితో ఆర్టీసీ ఎండి సజ్జనార్

## వరంగల్ రీజనల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**నవంబర్ 19 ప్రభాతవార్త బాలసముద్రం:** టీజీఎస్‌ఆర్‌టిసి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ మంగళవారం మధ్యాహ్నం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయం ను సందర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా హనుమకొండ విచ్చేసిన ఆయనను రీజినల్ మేనేజర్ డి. విజయభాను సాధారణంగా పుష్ప గుచ్చాలతో ఆహ్వానించారు. అనంతరం సజ్జనార్ రీజనల్ మేనేజర్ కార్యాలయం ను సందర్శించి త్వరలో రాబోతున్న ఎలక్ట్రికల్ బస్సుల యొక్క నిర్వహణ తదితర అంశాలపై ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ అధికారతో మాట్లాడారు. మహాలక్ష్మి పథకం అమలుపై రీజనల్ మేనేజర్ డి విజయభాను తో ముచ్చటించారు. కొద్దిపాటి సమయంలోనే జిల్లాలోని ఆర్టీసీ పనితీరును సమీక్షించారు. సందర్భాన్ని పురస్కరించుకొని డిప్యూటీ రీజినల్ మేనేజర్( ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు, ఈ ఈ భాస్కర్, వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, వరంగల్ 2 డిపో మేనేజర్ జోత్స్న, ఏవో రవీందర్ లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గారికి పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## లగచర్ల దాడి కేసు: కీలక నిందితుడు సురేష్ అరెస్టు



నిందితుడు సురేష్‌ను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకు వచ్చిన పోలీసులు

### పోలీసుల కళ్లుగప్పి కోర్టులో లొంగిపోయిన వైనం

**కొడంగల్,నవంబర్ 19ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన లగచర్ల దాడి కేసులో కీలకంగా భావిస్తున్న ఏ2 నిందితుడు బోగమోని సురేష్ ఎట్టకేలకు లొంగి పోయాడు. ఈనెల 11న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండ లంలోని లగచర్లలో ఫార్మ కంపెనీల ఏర్పాటు కోసం భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,కడా ప్రత్యేకా ధికారి వెంకట్‌రెడ్డి తదితర అధికారులపై జరి గిన దాడికేసులో సురేష్ కీలకనిందితుడు. అధికారులపైదాడి ఘటనను ప్రభు త్వం సీరియస్‌గా తీసుకుంది. >>2



రష్యాపై ఉక్రెయిన్ సుదూరశ్రేణి క్షిపణితో దాడి
ప్రతిగా రష్యా అణ్వాయుధ దాడికి సమాయత్తం! 2

వార్త

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.

-సిసిరో

# కాగితాల్లోనే గిరిజనాభివృద్ధి?

ఆదివాసుల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నామని నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి, ఎందరో గిరిపుత్రులు రకరకాల వాధ్యుల బారినపడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దరిద్రం, ప్రకృతితోపాటు మానవుడి దోపిడీలతో ఆదివాస ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. వారి కోసం ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న వేలాది కోట్ల రూపాయల్లో నాలుగోవంతు కూడా వారి దరికిచేరడం లేదనే విమర్శను కొట్టివేయలేం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వారికోసం ప్రత్యేకంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికే వేలాది ఆదివాస గ్రామాల్లో రహదారి సౌకర్యంలేదు. వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్ల కోసం పాకులాడుతున్నారే తప్పనేతల్లో చిత్తశుద్ధి కన్పించడం లేదు. వైద్యం, విద్య విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల రకరకాల వ్యాధులు విజృంభించడం, పెద్దఎత్తున గిరిపుత్రులు అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోతున్నది. అన్నింటి కంటే మించి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది ఆదివాసి బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్, విటమిన్ 'ఎ' లోపంతో క్రమేణా కంటిచూపు తగ్గి అంధులుగా మారుతున్నారనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తి జీవితంతోపాటు కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యం, విద్య విషయాల్లోనిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హం కాదు. గత నాలుగైదు దశాబ్దాలుగా గిరిజనుల అభ్యున్నతికి తామెంతో కృషి చేస్తున్నట్లు ఎప్పటికప్పుడు పాలకులు చెబుతూనే ఉన్నారు. గిరిజన తెగకు చెందినవద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై చర్చకు తెరలేసింది. భారత్‌లో దాదాపు ఏడువందలకుపైగా గిరిజన తెగలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నట్లు స్పష్టమైంది. మొత్తం దేశ జనాభాలో గిరిజనులు 8.6శాతం ఉన్నా ఆ ప్రాంతాల్లో శిశుమరణాల రేటు ఎక్కువగా ఉన్నట్లు నమోదవుతూనే ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో ప్రతి వెయ్యి మంది శిశు జననాలకు 2005-06లో అరవై రెండు మరణాలుచోటు చేసుకోగా 2019-20నాటికి మరణాలు తొంభైఐదునుంచి యాభైకి తగ్గాయి. కానీ జాతీయస్థాయిలో అది అధికమనే చెప్పొచ్చు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని అధ్యయనం చేయడానికి దాదాపు పదేళ్లక్రితం ప్రఖ్యాత ఆరోగ్య గ్రామీణ రంగ నిపుణుడు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఆ కమిటీ అనేక ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసి 2018లో ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అందులో గిరిజనులు ఏయే వ్యాధులతో అతలాకుతలం అవుతున్నారో సుస్పష్టంగా పేర్కొన్నది. ప్రతి నలుగురు గిరిజనులలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, అలాగే పదిహేను నుంచి యాభైనాలుగేళ్ల ఆదివాసుల్లో పొగాకు వినియోగం ఎక్కువగా ఉన్నట్లు, దాంతో అధిక శాతం మంది క్షయబారిన పడుతున్నట్లు కూడా నివేదిక వెల్లడించింది. మరోవైపు ఐదేళ్లలోపు ఆదివాసి చిన్నారులు నలభై శాతంసరైన పౌష్టికాహారం కొరవడి వయసుకు తగినఎత్తు, బరువు లేక గిడసబారిపోతున్నట్లు నివేదిక బయటపెట్టింది. ఇప్పుడేకాదు అంతకుముందు గిరిజనుల ఆర్థిక, సామాజిక, విద్య, ఆరోగ్య పరిస్థితులపై ప్రొఫెసర్ వర్గినీస్ ఖాక నేతృత్వంలో ఏర్పాటైనా ఉన్నత స్థాయి కమిటీ కూడా దాదాపు దశాబ్దం క్రితమే తన నివేదికను కేంద్రప్రభుత్వానికి అందించింది. గిరిజనులు అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను ఆ నివేదిక ఆనాడే కళ్లకు కట్టింది. వైద్యసేవలు అందకపోవడం వల్ల వారి జీవన స్థితిగతులు ఘోరంగా ఉన్నాయని వివరించింది. అడవిలో పోడు వ్యవసాయంపై ఆధారపడే గిరిజనులు తాము సేకరించే, పండించే పండ్లు, పప్పుదినుసులు, తేనె, దుంపలు, చిరుధాన్యాలు మంచి పోషక విలువలున్నా అవగాహన లేమితో వాటిని ఆహారంగా తీసుకోకుండా వారాంతంతో జరిగే సంతల్లో అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. మనదేశంలో ప్రజా వైద్యసేవలకు సంబంధించి ప్రణాళికలన్నీ దాదాపు ఒకటే విధంగా అమలు చేస్తుండడంతో గిరిజనులు వైద్యపరంగా అన్యాయం జరుగుతుందని ఖాక కమిటీ నివేదికలో వెల్లడించింది. మౌలిక వసతులు అందుబాటులోకి వస్తే గిరిజనుల ఆరోగ్య స్థితిగతుల్లో మార్పు తీసుకురావచ్చనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో ప్రణాళికాబద్ధంగా అడుగులు పడకపోవడం దురదృష్టకరం. పాలకులు కేటాయిస్తున్న నిధుల్లో ఆప్రాంత అభివృద్ధికినాలుగోవంతు వెచ్చించినా ఈ పరిస్థితులు దాపురించే అవకాశం లేదు. ఇప్పటికైనా ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు మాని త్రికరణశుద్ధిగా రాజకీయాలకుఅతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్యం, విద్య వంటి కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మట్టి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్నివ్వగలవాడు మహాకవి.



బైరన్

## ప్రజావాక్కు



### కల్తీమయం

నేడు ఏదిచూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు, నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహారపదార్థాలు, అన్నిటిలోను కల్తీయే. ముఖ్యంగా మనంతినే వివిధ పదార్థాలలో కల్తీ బాగా జరుగుతుంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికిహాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. కొన్నిచోట్ల తక్కువధరకే టిఫిన్లు, ఆహారం లభిస్తుండడంతో వాటిని తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని పేరున్న హోటళ్లు, రెస్టారెంట్‌లు సైతంఆహారం కల్తీ చేస్తుండడం శోచనీయం. కాబట్టి ప్రజలు కల్తీ బారినపడకుండా జాగురూకతతో ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఉనికి కోసమే పోరాటాలు

తండ్రి కోరాడని శ్రీరాముడు రాజ్యాన్ని వదులుకుని అడవికి వెళ్లాడు. సత్యంకోసం హరిశ్చంద్రుడు సర్వం కోల్పోయి బికారిగామారాడు. కర్ణుడు కవచకుండలాలను దానం చేసిప్రాణాలు పోగొట్టుకున్నాడు. దేశ స్వాతంత్ర్యం కోసం మహానుభావులు ఎందరోఆస్తిపాస్తులను, ఆప్తులను చివరికి తాను ప్రాణాలను కూడాపోగొట్టుకున్నారు. తమ త్యాగ గుణంతో ఎందరిహృదయాలనో గెలుచుకున్నారు. శాశ్వత కీర్తిని గడించారు. వీరిలానే ప్రతి ఒక్కరు స్వార్థం వీడి పది మంది మేలు కోసం సమాజహితం కోసం పాటుపడాలి. దేశం మనకేం ఇచ్చింది అని కాకుండా దేశానికి మనమేమి ఇస్తున్నాం అనిఆలోచించాలి. అవసరమైతే త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న కల్తీని అరికట్టలేమా?

రాష్ట్రంలో కల్తీ ఆహారం వల్ల ఇటీవల కొందరు మృతి చెందడం దురదృష్టకరం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యే ఉడకబెట్టని గుడ్లతో చేసే మయోనిజ్ తయారీ, నిల్వ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. ప్రజారోగ్యాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వాలు కల్తీ ఆహారంపై మరింత కఠినంగా వ్యవహరించాలి. పౌష్టికాహారం ప్రాముఖ్యత గుర్చివిస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. స్ట్రీట్‌ఫుడ్‌పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి.

-ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేట జిల్లా

### పథకాల దుర్వినియోగం సరికాదు

ఒక పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే చాల గొప్ప విషయం మనం ఇంతకు ముందే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన విజయాలు చూసిఉన్నాం. ఏదేశం అయిన ఆర్థికాభివృద్ధి సాధించడానికి పరిపూర్ణ ఆరోగ్యం సమకూర్చుకోవడం ముఖ్యం. అయితే 2014 ముందు 39 శాతం ఉన్న స్వచ్ఛత 2014 తరవాత ప్రజా భాగస్వామ్యం పౌరుల బాధ్యతాయుత వైఖరి మూలంగానే ఇవ్వాళ 93 శాతం మంది మహిళలు డిగ్నిటీ ఆఫ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. నేడు భారత దేశంలో ఈ పది సంవత్సరాలలో 11.5 కోట్ల సౌచాల యాలు నిర్మాణం చేసిఇవ్వాళ ఓడీఫ్ నుండిఓడీఫ్ ప్లేస్‌వరకు ప్రయాణం సాగుతోంది. ఈప్రయాణంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మూడో లక్ష్యంఅయిన అందరికి ఆరోగ్యం, ఐదవ లక్ష్యం అయిన జెండర్ సమానత్వంను సాధించే వైపుగా ప్రయాణం చేస్తున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 6వ లక్ష్యంలో శుభ్రత కూడా చేకూరుతుంది. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టడంతోసంపద చేకూరుతుందని ప్రపంచబ్యాంకు నివేదిక తేటతెల్లం చేస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### రైలు ప్రమాదాలను నివారించాలి

భారత దేశంలో మానవ వాణిజ్యానికి సంబంధించిన రవాణా రైలు ద్వారానే జరుగుతుంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఎక్కువగా ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరపర్యవేక్షిస్తూ అక్కడక్కడా మరమ్మతులు చేస్తూ ముందుకు పోవాలని కోరుతూ గతంలో జరిగిన ప్రమాదాల్లాంటివి పునరావృతం కాకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికా వార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంత మంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడునిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి వారిని సస్పెన్షన్లతో సరిపెట్టక ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలి.

-జి.ఎన్.రాజేష్, ఏలూరుజిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మసకబారుతున్న పాలబుగ్గల పసిబాల్యం

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.**

ఆర్.కె.కృష్ణ

ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది. 1989, నవంబరు 20న బాలల హక్కులపై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధిలేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికివెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికివిముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలుచేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే



పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాలలోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగాచేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతుమంది మనదేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లల నందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమికవిద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# ఆహార తయారీలో నాణ్యతా ప్రమాణాల కొరత

డి. అశోక్

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా సర్వే ప్రకారం ఫుడ్ క్వాలిటీ ఇండెక్స్‌లో హైదరాబాద్ అట్టడుగు స్థానంలో నిలవడం నివ్వెరపరుస్తోంది. ఇటీవల కాలంలో ఫుడ్ విషయంలో భాగ్యనగరం ప్రతిష్ట మసకబారుతూ వస్తున్నది. కల్తీ ఆహారానికి సంబంధించి భారత్‌లోని ప్రముఖ 19 నగరాల్లో క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఈ సర్వే చేపట్టింది. ఆహార నాణ్యత ప్రమాణాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే చేపట్టగా హైదరాబాద్ ఆఖరి స్థానంలో నిలిచింది. కల్తీ ఆహారంలో టాప్ ప్లేస్‌లో నిలువగా నగరంలోని హోటల్స్, రెస్టారెంట్స్ సైతం కనీసం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విషయం సర్వేలో వెల్లడి కావడం ఆందోళన వ్యక్తమవుతున్నది. దాదాపు 62శాతం హోటల్స్‌లో గడువు తీరిన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలుస్తున్నది. వాస్తవానికి ఆహారం విషయంలో హైదరాబాద్‌కు ఎంతో ఘనచరిత్ర ఉన్నది. హైదరాబాద్ బిర్యానీ, హలీంతో పాటు మొఘలాయి వంటకాలకు హైదరాబాద్ అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జించింది. అయితే, ఇటీవల కాలంలో అధికారులు నిర్వహించిన దాడుల్లో దిగ్భ్రాంతిని కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల్లో కుళ్లిపోయిన పదార్థాలను వినియోగించడం, నాసిరకమైన పదార్థాలను వినియోగిస్తున్నట్లు తేలింది. అయితే, నగరంలోని పలు హోటల్స్ ఆహారం తిన్న పలువురికి ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. గడిచిన రెండు నెలల్లో నగరంలో 84శాతం ఫుడ్ పాయిజనింగ్ కేసులు రికార్డయ్యాయి. దాంతో హోటల్స్, రెస్టారెంట్స్‌లో నాణ్యతా ప్రమాణాలు ఎలాఉంటున్నాయో అవగతమవుతున్నది. ఇదిలా ఉండగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వేతో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. హోటల్స్, రెస్టారెంట్లలో మార్పులు వచ్చే వరకు దాడులు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీలోని బృందాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో నగరంలోని పెద్ద పెద్ద



హోటల్స్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోని డొల్లతనం బయటపడున్న పరిస్థితి నగరవాసులను ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజు రోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతోపాటు రసాయనాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలా చోట్ల బిర్యానీ కల్తీ అవుతున్నట్లు గుర్తించారు. గత నెలలో భువనగిరిలోని ఒక ప్రముఖ హోటల్‌లో బిర్యానీలో చనిపోయిన జెర్రి ఉండడం వైరల్ అయింది. తందూరి చికెన్, చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తోంది. వంట చేసే పరిసరాల్లో ఎలాంటి శుభ్రత పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గది పరిసరాలు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు, వాటిపై కుప్పలు కుప్పలుగా బొద్దింకలు పారడం టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. అంతేకాకుండా ఆహార పదార్థాల నిల్వల్లోనూ కనీస నిబంధనలు పాటించడం లేదని నిర్ధారించారు. రోడ్డు పక్కన మిర్చీబండి, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ లాంటి వాటిల్లో కాచిన నూనెలోనే మళ్లీ మిర్చివేయడం జరుగుతుంది. నూనె రంగు కూడా నల్లగా మారుతుంది. ఇలాంటి నూనెతో చేసిన వంటకాలు ఆరోగ్యానికి ఎంత హానికారమో అందరికి తెలుసు. అయినా అలాంటి వాటినే తినడానికి ఇష్టపడుతున్నారు. ఫైవ్‌స్టార్ హోటల్, స్ట్రీట్‌ఫుడ్ స్థాయి ఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో అక్కడక్కడా ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహిస్తున్న తనిఖీల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. టీ పొడి, పాలు, పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు, నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు, నిల్వ తీపి పదార్థాలు, హోటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకు కొన్ని స్టాల్స్‌లో నాణ్యత ప్రమాణాలు లోపించాయని తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. కొరవడిన ప్రమాణాలు సగటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కల్తీ, నకిలీ ఆహార పదార్థాలను, మసాలా దినుసులను ఉపయోగించి వంటకాలు తయారుచేసే హోటళ్లు, రెస్టారెంట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇలాంటి హోటళ్లు, రెస్టారెంట్లను సీజ్ చేస్తామని, అవసరం అనుకుంటే ఒకటి, రెండు హోటళ్లను సీజ్ చేసి చూపించే కఠినచర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా నిరంతరం కల్తీపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. ●

# వృద్ధుల సంక్షేమానికి మరిన్ని చర్యలు అవసరం

మోటె చిరంజీవి

ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబాల వైపు మళ్లడం వల్ల చాలా మంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండా పోయింది. కొన్ని కుటుంబాలకు బయటివారి సహాయం తీసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదు. చాలామంది పిల్లలు తమ తల్లిదండ్రులైన వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, విడిచిపెట్టడం వంటివి చేస్తారు. నానాటికీ పెరుగుతున్న వృద్ధుల జనాభాతో, వృద్ధాశ్రమాల ప్రాముఖ్యత ఈనాటి కంటే చాలా సందర్భోచితంగా ఉంది. వృద్ధాశ్రమాన్ని పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారు. వృద్ధాశ్రమం ఉద్దేశ్యం వృద్ధులకు మద్దతు ఇవ్వడానికి, ఎవరూ లేని వారికి సురక్షితమైన స్వర్గధామం. కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధా శ్రమంలోకి వెళుతుండగా, మరికొంత మంది ఆర్థిక, సామాజిక లేదా ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా, ఇతరులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళుతున్నారు. వృద్ధా శ్రమాలు ప్రైవేట్ యాజమాన్యం లేదా ప్రభుత్వం లేదా లాభాపేక్ష లేని సంస్థల చేత నిర్వహించబడతాయి. వృద్ధులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నివాస స్థలాన్ని అందించడం, వారి శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడం, స్నానం, వస్త్రధారణ మందుల నిర్వహణ వంటి రోజువారీ కార్యకలాపాలకు సహాయం చేయడం ద్వారా స్వయంప్రతిపత్తి భావాన్ని ప్రోత్సహించడం, దీర్ఘకాలిక అనారోగ్యాలు లేదా వైకల్యాలున్న వారికి వైద్య సంరక్షణ అందించడానికి, సామాజిక ఒంటరితనాన్ని నివారించడానికి, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి వినోద కార్యకలాపాలు, అందించడం వృద్ధులు కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు, ఆత్మవిశ్వాసం, స్వీయ విశ్వాసం భావాన్ని కలిగించడం, వృద్ధుల పట్లగౌరవాన్ని పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడం చేస్తాయి. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి మొదటి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవన శైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగాఉండేవి, అక్కడ పెద్దలను గౌరవించేవారు. చాలామంది యువకులు ఉద్యోగాల కోసం, తమ తల్లిదండ్రులను వదిలి విదేశాలకు వలస వెళ్తున్నారు. దీని ఫలితంగా వృద్ధులకు సాంగత్యం, సంరక్షణ లభించే వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి. మారుతున్న జీవనశైలి, పెరిగిన జీవన కాలపు అంచనా, పెరుగుతున్న జీవనవ్యయం, సమాజంలో మారుతున్న మహిళల పాత్ర వంటి వివిధ కారణాల వల్ల ఇవి బాగా ప్రాచుర్యం పొందాయి. వృద్ధాశ్రమలు సరైన పరిష్కారం కానప్పటికీ, వృద్ధులు సుఖంగా జీవించడానికి వారికి అవసరమైన సంరక్షణను పొందేందుకు అవి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ ప్రకారం అరవై దాటిన వారిని వృద్ధులుగా గుర్తిస్తున్నప్పటికీ, నేడు దేశంలోని 140 కోట్ల జనాభాలో వృద్ధుల జనాభా 10 శాతానికి పైగా ఉన్నారు. 2036 నాటికి 15 శాతానికి అనగా సుమారు 22.7 కోట్లు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 20.8 శాతానికి అనగా సుమారు 34.7 కోట్లు రెండింతలు పెరుగుతుందని అంచనా. మనదేశం ఉమ్మడి కుటుంబ సంప్రదాయాలు విచ్ఛిన్నమై, సంస్థాగత



సంరక్షణ మౌలిక సదుపాయాలు కూడా లేని సమయంలో వృద్ధాప్య జనాభా పెరుగుదలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హెల్ప్‌ఏజ్ ఇండియా నివేదిక ప్రకారం 2026 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య17 కోట్లకు పైగానే పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి పట్ల ప్రభుత్వాలుసరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ సమాజం మెరుగైన భవిష్యత్తు దిశగా ప్రయాణించాలంటే వృద్ధులను వదిలించుకోవాలన్న ఆలోచనల్ని వీడాలి. పెద్ద వయస్కుల అపార అనుభవాన్ని సమాజహితానికి ఉపయోగించుకోవాలన్న విజ్ఞతతో వ్యవహరించాలి. వృద్ధాప్యంలో వినికిడిలోపం, కంటిశుక్లం, వక్రీభవన లోపాలు, వెన్ను, మెడనొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్, దంతసమస్యలు, జీర్ణకోశం, మోకాళ్ళ, కీళ్ళ నొప్పులు, బిపి, షుగర్, డిమెన్షియావంటివి వృద్ధులలో కనిపించే అతి సాధారణ రుగ్మతలు. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలితో ఈ సమస్యలను, పరిస్థితులను నివారించవచ్చు. ధైర్యం, గట్టి సంకల్పం వున్నవారు యోగ, నడక, వ్యాయామం చేస్తూ ఉత్సాహంగానే వుంటారు. అటువంటి వాతావరణాన్ని కుటుంబ సభ్యులే కల్పించాలి. అర్థవంతమైన సామాజిక సంబంధాలే వృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సుపై తీవ్రప్రభావం చూపుతాయి. అందుకే వృద్ధులఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు, కుటుంబ సభ్యులు వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి. వృద్ధాశ్రమాలు మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి. వృద్ధాశ్రమంలో అందరూ వారి వయస్సువారు ఉండటం వల్ల వారు మాట్లాడుకోవడానికి, వారి ఆలోచనలు పంచుకోవడానికి, ఒంటరి తనం పోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. కొంత మంది పెద్దలు వారి పిల్లలను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళితే, మరి కొంతమంది ఇంట్లో పోరు భరించక ఆశ్రమాలకు వెళుతున్నారు. ఈ వృద్ధాశ్రమాలలో అత్యవసర వ్యవస్థలు వంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. వైద్యులు జనాభాలోని కొన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండరు. అన్ని వృద్ధాశ్రమాలు ఒకే విధమైన సంరక్షణను అందించవు. అందించిన సేవలు చాలా మారవచ్చు. కొన్ని వృద్ధాశ్రమాలు డబ్బులు తీసుకుని వారికి సేవలు చేస్తే, మరి కొన్ని వృద్ధాశ్రమాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుండా వారి సేవలను అందిస్తున్నాయి. సమాజంలోని ప్రతి ఒక్కరం కొన్ని పనులను చేపట్టడం ద్వారా వృద్ధులకు సహాయం చేయవచ్చు. ఇంటి పనుల వంటి రోజువారీ పనులలో వారికి సహాయం చేయండి. రెగ్యులర్ చెక్ అప్‌లను చేయించడమే కాకుండా సకాలంలో మందులు అందించాలి. వారి ఆరోగ్య అవసరాలను అర్థంచేసుకోవాలి. వారు చెబుతున్న కథలు, అనుభవాలు పంచుకోనివ్వండి. కుటుంబ సమావేశాలు, ఈవెంట్‌లు లేదా చిన్న పర్యటనలలో వారిని చేర్చండి. ఎప్పుడూ వారి పట్ల గౌరవం, సహనం చూపండి. అవసరమైతే, వారి ఆర్థిక నిర్వహణలో వారికి సహాయం చేయండి లేదా వారికి ఆర్థికంగా మద్దతు ఇవ్వండి. సాధారణ వయస్సు సంబంధిత సమస్యలు వారికి మెరుగైన సహాయం చేయడానికి పరిష్కారాల గురించి తెలుసుకోండి. వృద్ధులను మనం బాగా చూసుకుంటే అప్పుడే వృద్ధాశ్రమాలు తగ్గి వారు ఇంట్లోనే హాయిగా జీవిస్తారు. కష్టపడి పెంచి పోషించినటువంటి తల్లిదండ్రులను ఇష్టంగా పోషిద్దాం. మన ఇంట్లో వున్న వృద్ధులను వారికి నచ్చినట్టు ఇష్టంగా, స్వేచ్ఛగా, బతకనిద్దాం. వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తు తరాలకు ఆదర్శం అవుదాం. ●

# 'మహా' సంగ్రామానికి పార్టీలు రెడీ



**మహారాష్ట్రలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ, బరిలో 2086 మంది స్వతంత్రులే**

**జార్ఖండ్‌లో రెండోవిడత పోలింగ్‌కు 528 మంది పోటీ, రెండు రాష్ట్రాల్లోను బరిలో దిగ్గజాలు, మహామహులు**

**ముంబయి, నవంబరు 19:** దేశ ఆర్థికరాజధాని ముంబయిగా ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక లంటే దేశవ్యాప్తంగా అందరికీ ఆసక్తి కలిగించే అంశమే. దీనికితోడు మహారాష్ట్రలో నెలకొన్న ఇటీవలి పరిణామాలతో ఏపార్టీ ప్రభుత్వం అధి కారంలోకి వస్తుందో అన్న ఉత్కంఠ సహజంగానే అన్నివర్గాల్లోను పెరిగింది. బుధవారం ఒకేరోజు అన్ని నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించిన తర్వాత పోలింగ్‌కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసారు.మహాయుతి, మహావికాస్ అఘాడి ఈ రెండుకూటములు ఒకరిపై ఒకరు పోటాపోటీ ప్రచారం చేసుకున్నారు. ఎన్నికల బరిలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో 2086మంది స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. బిజెపి 149 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుంటే, షిండే శివసేన 81స్థానాలు, అజిత్ పవార్ ఎన్సీపీ 59 నియోజకవర్గాల్లో పోటీ చేస్తోంది. ఇక మహావికాస్ అఘాడిపరంగా అయితే శివసేన ఠాకరే వర్గం 95 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ101 స్థానాల్లోను, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ 86మంది అభ్యర్థులను రంగంలోకి దింపింది. ఇక చిన్నపార్టీలు అయిన బహుజన్ సమాజ్ పార్టీ, మజ్లిస్ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. బిఎస్‌పి మొత్తం 237 మంది అభ్యర్థులను పోటీకి దింపితే మజ్లిస్‌పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తోంది. మొత్తం 288మంది సభ్యులున్న అసెంబ్లీ ఎన్నికలు ఈసారి అన్ని పార్టీలకు అగ్నిపరీక్షగా మారాయి. మొత్తం 96 మిలియన్ల మంది అర్హులైన ఓటర్లు తమతమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 4.97 కోట్లమంది పురుషులు, 4.66 కోట్లమంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 1.85 కోట్ల మంది యువ ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షల మంది మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారుకూడా ఉన్నారు. అలాగే జార్ఖండ్‌లో కూడా రెండో విడతలో మొత్తం 38 నియోజకవర్గాలకు బుధవారమే పోలింగ్‌జరుగుతోంది. జార్ఖండ్ ముక్తిమోర్చా ఆధ్వర్యంలోని ఇండియా బ్లాక్, బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటములు ఇంటింటికి వెళ్లి ప్రచారంకూడా చేసాయి.

రెండో విడత పోలింగ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో పాటు మాజీ సీఎం బాబులాల్ మరాండి, రవీంద్రనాథ్ మహతోలు పోటీలో ఉన్నారు. దుమ్కనుంచి బేబీదేవి దీపికా పాండే కాంగ్రెస్ తరపున మహాగామా, జాంతారానుంచి సీతా సోరెన్, గాండే నియోజకవర్గంనుంచి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌లు పోటీలో ఉన్నారు.

అలాగే దుంకానుంచే మరో కీలక నేత బసంత్‌సోరెన్ పోటీలో ఉన్నారు. మొత్తం 528 మంది అభ్య ర్థులు పోటీ చేస్తున్నారు. 55 మంది మహిళలు, ఒక థర్డ్‌జండర్ కూడా పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రక టించారు. మొత్తం 1.23 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 60.79 లక్షలమంది మహిళలు ఉన్నారు. మొత్తం 14వేలకుపైగా పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేసారు. మొత్తం 81నియోజకవర్గాలకు మహారాష్ట్ర ఓట్లలెక్కింపు తోపాటే 23వ తేదీ ఫలితాలను ప్రకటిస్తారు. ఇకకేంద్ర సమాచారశాఖ బ్యూరో ఓటర్ అవగాహన వ్యాన్‌ను ఏర్పాటు చేసింది. మొత్తం 15జిల్లాల్లో ఈ వాహనం పర్యటించింది. ఎన్నికల విధానాలు, నిబంధనలు, పోలింగ్‌కేంద్రాల ప్రాంతాలు, ఎన్నికల నియమావళి వంటి వాటిని ప్రచారంచేస్తూ ఈ వాహనం తిరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం మొట్టమొదటిసారి బృహన్ ముంబయి మున్సిపల్ కమిషనర్‌ను జిల్లా ఎన్నికల అధికారిగా రెండుజిల్లాలకు నియమించింది.

ఇక నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అయితే పోలింగ్‌రోజున ఓటర్లకు 20శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఎంపికచేసిన ఆహార తినుబండారాల స్టాల్లో ఈడిస్కౌంట్ లభిస్తుంది. రెండురాష్ట్రాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బిజెపి వరంగా స్టార్ క్యాంపెయినర్లు ప్రధానినరేంద్రమోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డాలు విస్తృత ప్రచారంచేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ సోదరి ప్రియాంక గాంధీలు జార్ఖండ్, మహా రాష్ట్రల్లో విస్తృత ప్రచారం చేసారు. 20వతేదీతో రెండు రాష్ట్రాల్లోను పోలింగ్ పూర్తవుతుంది. 23వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# ఇరాన్ అణు పరికరాల సరఫరా కేంద్రంపై దాడి

## ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో నెతన్యాహు వెల్లడి

**టెల్‌అవీవ్, నవంబరు 19:** ఇరాన్ అణు కార్యక్ర మంలో భాగంగా కీలక పరికరాలు తయారుచేసే స్థావరాలపై తాము అక్టోబరులోనే దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు అంగీ కరించారు. ఈ విషయాన్ని ఆయన దేశ పార్ల మెంట్‌లో వెల్లడించారు. తాము వాటిని ధ్వంసం చేసినా.. ఇజ్రాయెల్ అణు కార్యక్రమం ఆగలేదని ఆయన పేర్కొన్నారు. ఇక ఏప్రిల్‌లో తాము చేసిన దాడిలో టెహ్రాన్ చుట్టూ మోహరించిన మూడు ఎస్-300 బ్యాటరీలను ధ్వంసం చేశామని నెతన్యాహు తెలిపారు. మరో మూడు బ్యాటరీలు ఆ దేశం వద్ద మిగిలి ఉండగా.. అక్టోబరులో చేసిన దాడిలో వాటిని కూడా ధ్వంసం చేశామన్నారు. అదే సమయంలో క్షిపణుల్లో వాడే ఘన



ఇంధన తయారీ కేంద్రాన్ని కూడా పేల్చేశామన్నారు. వీటికి ఇరాన్ ప్రతిదాడులు చేస్తుందని అంచనా వేసి అవసరమైన ప్రతిస్పందనను ఇజ్రాయెల్ సిద్ధం చేసింది. 'ఇరాన్ అణు కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే.. మిగిలిన సమస్యలు మొత్తం పునరా వృతం అవుతాయి. ఇరాన్ ముసుగు సంస్థలు మరోసారి బలోపేతమై.. ఇజ్రాయెల్‌పై దాడులకు దిగుతాయి' అని నెతన్యాహు పేర్కొ న్నారు. అందుకే ఇరాన్ అణుసామర్థ్యాన్ని సం తరించుకోకుండా చూడటం చాలా ముఖ్యమని చెప్పారు.

**డొనాల్డ్ ట్రంప్ వచ్చాక చూస్తాం: నెతన్యాహు**

వాషింగ్టన్‌లో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వంతో కలిసి.. ఇరాన్ అణుస్థావరాలు, ఇతర ముప్పుపై దాడి చేసే సామర్థ్యాలను పరీక్షి స్తామని నెతన్యాహు వెల్లడించారు. ఏ రకంగా దాడులు చేస్తాం, మా విధానం ఏమిటీ అనేది ఇప్పుడే బహిర్గతం చేయమని.. కొత్త అధ్యక్షుడు ఆఫీసులోకి వచ్చేందుకు ఇంకా సమయం ఉందన్నారు. బైడెన్ పాలన చివరి రోజుల్లో అమెరికా నుంచి వచ్చే సూచనలన్నీ పాటిస్తామని కచ్చితంగా చెప్పలేమని వెల్లడించారు. బైడెన్ కార్యవర్గం చాలాసార్లు షరతులు విధిం చిందని నెతన్యాహు గుర్తుకు తెచ్చుకున్నారు. 'గాజాలోకి వెళ్లొద్దన్నారు. ఖాన్ యూనిస్‌పై అడుగు పెట్టొద్దన్నారు. ఇలానే రఫాపై దాడు లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవేళ అమెరికా మాటను కాదని వెళితే ఒంటరిగా పోరాడాల్సి ఉంటుందని బైడెన్ చెప్పారు. కీలక ఆయుధాల సరఫరాను ఆపుతామని కూడా హెచ్చరించారు. అన్నంత పని చేశారు' అని నెతన్యాహు అసం తృప్తిని వ్యక్తం చేశారు. తామే సొంతంగా పోరా డతామని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు వెల్లడించినట్లు కూడా చెప్పారు.



## దట్టమైన మంచుతో స్కూలు బస్సుకు ప్రమాదం
## పది మంది విద్యార్థులకు తీవ్రగాయాలు

**ముజఫర్‌నగర్(యుపి), నవంబరు 19:** దట్టమైన మంచుకావడంతో ఎదురుగా వస్తున్న వాహ నాలు కనిపించక స్కూలు బస్సు ఒకటి ప్రమా దానికి లోనయింది. యుపిలోని ముజఫరా నగర్‌లో ఛాజ్‌పూర్; రాజ్‌పూర్‌రోడ్డుపై జరిగిన ఈ ప్రమాదంలో కనీసం పది మంది విద్యార్థు లకు తీవ్ర గాయాలయ్యాయి. కంథాలాలోని గాయత్రి స్కూలునుంచి విద్యార్థులను ఈ బస్సు తీసుకుని వస్తున్నట్లు సర్కిల్ అధికారి సంత్‌ప్రసాద్ ఉపాధ్యాయ్ వెల్లడించారు. పోలీసులు లోడర్‌ను సీజ్‌చేసి డ్రైవర్‌నుకూడా అరెస్టు చేసారు. గాయపడిన విద్యార్థులను బుధానా లోని పిహెచ్‌సికి తరలించారు. ఆ తర్వాత ఆరుగురిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇం దుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ అధికారి తెలిపారు.

# ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తున్న బిజెపినేత

## బివిఎ అభ్యర్థి ఫిర్యాదుతో ఎన్నికల సంఘం కేసునమోదు

**ముంబయి, నవంబరు 19:** మహారాష్ట్ర ఎన్నిక లకు ఒకరోజు ముందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్‌తావ్డే ఓటర్లకు డబ్బులు పంపిణీచేస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. ప్రత్యర్థి బహుజన్ వికాస్ అగాఢి(బివిఎ) అభ్యర్థి తావ్డే ఓటర్లకు సొమ్ములు పంపిణీ చేస్తున్నారని ఆరో పించారు. బివిఎనేత హితేంద్ర ఠాకూర్ మాట్లా డుతూ తన నియోజకవర్గంలో డబ్బులు పంపిణీ తావ్డే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసారు. దీనితో ఎన్నికల సంఘం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కొందరు బిజెపి నాయకులే తనకు సమాచారం ఇచ్చారని, వినోద్ తావ్డే విరార్‌కు వచ్చి ఐదు కోట్ల రూపాయలు ఓటర్లకు పంపిణీచేస్తున్నట్లు సమాచారం ఇచ్చారని తెలిపారు. తావ్డే లాంటి జాతీయ నాయకుడు ఇలా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం నేరమని అందువల్లనే తాను ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. బివిఎ ఎమ్మెల్యే



మాట్లా డుతూ తావ్డే బసచేసిన హోటల్‌లో సిసిటివి కెమేరాలను కూడా బంద్ చేసారన్నారు. వాసాయి, విరార్, ముంబయిలలో తావ్‌డే ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తుండగా పట్టుబడి నట్లు తెలిపారు. అలాగే హోటల్‌లో ఐదు కోట్ల నగదు కూడా లభించిందని చెప్పాడు. అయితే తావ్డే ఈ ఆరోపణలను ఖండించారు. ఎంవిఎ ఇదొక పబ్లిసిటీ స్టంట్‌గా చేస్తోందని, ఓటమి భయం పట్టుకుందని బిజెపి నేతలు ఆరోపిం చారు. బివిఎ పార్టీ కార్యకర్తలు తావ్డేను హోటల్ వద్ద చుట్టుముటిన విడియోలు నెట్టింట హల్ చల్ చేసాయి.

## స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి నేతల ఘననివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 19:**మాజీ ప్రధాని దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేతలం దరూ ఘననివాళుల ర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నివాళు లర్పించారు. ఢిల్లీలోనిశక్తి స్థల్‌లో ఉన్న ఇందిరాగాంధీ సమాధివద్ద పుష్పాం జలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసం దర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫోటోలను ఎక్స్‌వేదికగా షేర్‌చేసారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపిస్తాయంటూ రాహుల్ తనపోస్ట్‌లో పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఠారెత్తిస్తున్న ఉల్లి

**ముంబయి,నవంబరు 19:** ముంబయి మార్కెట్‌లో ఉల్లి ధరలు ఠారెత్తిస్తున్నాయి. హైదరాబాద్‌లో కాస్త అదుపులోనే ఉన్నా ఢిల్లీలాంటి నగరాల్లో కిలో ఉల్లి దాదాపు రూ.100 పలుకు తోంది. దీంతో పలువురు హోటల్ నిర్వాహకులు సలాడ్‌లో ఉల్లికి బదులుగా దోసకాయ, ముల్లంగి ముక్కలను వాడుతున్నారు. ఉల్లి ధరల పెరుగు దలకు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు దగ్గరి సంబంధాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఉల్లి సాగు చేస్తున్న రాష్ట్రాల్లో మహారాష్ట్రది అగ్రస్థానం. ఇక్కడి నుంచి విదేశాలకు లక్షలాది టన్నులు ఎగుమతి అవుతుంటాయి. మనదేశంలో ఉల్లి ధరలు పెరిగితే ఎగుమతులపై కేంద్రం పరిమితులు విధిస్తుంది. దీంతో స్వదేశంలో ధరలు కొంత వరకు తగ్గుముఖం పడుతుంటాయి. కానీ మహారాష్ట్రలో ఎన్నికల నేప



థ్యంలో ఆ సాహసం చేసేందుకు కేంద్రం ముందుకు రావడం లేదు. దీనికి ఎన్డీయే గత అనుభవాలు కారణమే. ఉల్లి ధరల పెరుగుదలకు ఎగుమతులపై పరిమితులు విధించకపోవడం ఒక కారణమైతే తగినంత ఉత్పత్తి లేకపోవడం మరో కారణం. రబీ సీజన్‌లో మధ్య భారతంలో తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల ఈ యేడాది దిగుబడి భారీగా తగ్గింది. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్‌లో పండిన పంట ఇంకా మార్కెట్‌లోకి రాలేదు. ఫలితంగా ఉత్పత్తి, వినియోగం మధ్య అంతరం బాగా పెరిగి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతఏడాది రబీ సీజన్‌లో నాసిక్‌లోని లసల్‌గావ్ హోల్‌సేల్‌మార్కెట్‌కు సుమారు 1,000 టన్నుల ఉల్లి వస్తే ఈ యేడాది కేవలం 200 నుంచి 250 టన్నులు మాత్రమే వచ్చింది. దీనినిబట్టి ఉత్పత్తిఎంతమేర తగ్గిందో అంచనా వేయవచ్చు. ఉల్లిధరల ప్రభావం మహారాష్ట్ర ఎన్నికలపై ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు.1998లో బిజెపి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసేందుకు కారణం కూడా ఉల్లిధరలే. ఇదేతరహా పరిస్థితులు ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు ముందు కూడా కనిపించాయి.


**టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (TISS)**

V.N. పురవ్ మార్గ్, డియోనార్, ముంబై 400 088

(UGC చట్టం, 1956 యొక్క సెక్షన్ 3 క్రింద డీమ్డ్ యూనివర్సిటీ)

(GoI విద్యా మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థ)

**2025-2026 విద్యా సంవత్సరానికి TISS ప్రవేశ ప్రకటన**

TISS, ఒక మల్టీ-క్యాంపస్, డీమ్డ్ యూనివర్సిటీ. **CAT స్కోర్-2024**పై ఆధారపడి 2025-2026 విద్యా సంవత్సరానికి, ఈ క్రింద పేర్కొన్న, పూర్తి-కాలం (రెగ్యులర్) పోస్ట్-గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రోగ్రామ్‌ల ప్రవేశాలను TISS ప్రకటిస్తోంది. TISS ప్రోగ్రామ్‌లకు **CAT 2024**కు నమోదు చేసుకొన్న అభ్యర్థులు TISS పోర్టల్‌పై కూడా వేరుగా నమోదు చేసుకోవాలి. CAT 2024 పరీక్షకు నమోదు అభ్యర్థులు, CAT ప్రకటన/ CAT వెబ్‌సైట్ అనుసరించాలి.

అర్హత, ప్రవేశ విధానం, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం మరియు ఇతర తాజా వివరాలు/ సవరణలను గురించిన సమాచారానికి **https://admissions.tiss.edu/admission/ma/programmes/** దయచేసి వీక్షించండి.

**ముంబై క్యాంపస్**

1. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ & లేబర్ రిలేషన్స్‌లో M.A.
2. ఆర్గనైజేషన్ డెవలప్‌మెంట్, ఛేంజ్ మరియు లీడర్‌షిప్ (స్వయం ఆర్థిక వంతం)లో M.A.
3. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క మాస్టర్ (MHA)

**దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబర్ 09, 2024**

CBC 21323/12/0004/2425 రిజిస్ట్రార్


# మావోయిస్టునేత విక్రమ్‌గౌడ ఎన్‌కౌంటర్

**కర్నాటక, కేరళ, తమిళనాడుల్లో 50కిపైగా కేసులు**
**పదేళ్లక్రితమే రూ.5 లక్షల రివార్డుప్రకటించిన కర్ణాటక**

**బెంగళూరు, నవంబరు 19:** దక్షిణాదిలోమూడు రాష్ట్రాలకు వాంటెడ్ మిలిటెంట్‌గా ఉన్న మావో యిస్టు నాయకుడు విక్రమ్‌గౌడ పోలీస్ ఎన్ కౌంటర్‌లో చనిపోయాడు. కర్ణాటక, కేరళ, తమి ళనాడు రాష్ట్రాలపరిధిలో ఈ మావోయిస్టు నాయ కుడిపై 50కిపైగా కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన విక్రమ్‌గౌడ కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టు సంస్కరణలను వ్యతిరేకిస్తూ వచ్చాడు. ప్రభుత్వం మావో యిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చేందుకు వీలుగా కొన్ని సంస్కరణలు తెచ్చింది. ఇవన్నీ మావోయిస్టులను మట్టుబెట్టేందుకేనని విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఉడుపి జిల్లాలోని హెబ్రితాలూకా కుద్లు నదవాలు గ్రామానికి చెందిన గౌడ మావోయిస్టు విభాగంలో అంచలం చెలుగా ఎదిగాడు. కుప్పుస్వామి తమిళనాడును పర్యవేక్షిస్తుంటే దక్షిణాది రీజియన్‌లో విక్రమ్‌గౌడ కర్నాటక ప్రాంతం పర్యవేక్షిం చాడు. రెండు దశాబ్దాలుగా మూడు రాష్ట్రాలకు చిక్కని నేతగా కొనసాగాడు. మూడుసార్లుకర్ణాటక పోలీసుల నుంచి తప్పిం చుకున్నాడు. 2016లో కేరళ పోలీసుల వలలో చిక్కినట్లే చిక్కి తప్పిం చుకున్నాడు. పశ్చిమఘాట్‌లోని దట్టమైన అడవుల్లోకి పారిపోయాడు.అలాగే హక్కుల కార్యకర్త గౌరీలంకేష్‌ను కూడా విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించాడు.



ఆమెకు వ్యతిరేకంగా పోస్టర్లు కూడా వేసాడు. నేత్రావతి విభాగానికి చీఫ్‌గా వ్యవహరించాడు. కార్మిక సంఘం బ్యాక్‌గ్రౌండ్ ఉన్న విక్రమ్‌గౌడ వెనువెంటనే చురుకుగా మావో కార్యకలాపాల్లో ఉన్నాడు. పోలీసులు ఆతని తలపై పదేళ్లక్రితమే ఐదు లక్షల రివారు ప్రకటించింది. చిక్కమగళూరు జిల్లాలోనే 13 కేసులున్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటకల్లో మొత్తం 50కిపైగా కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక హోంమంత్రి జిపరమేశ్వర అసెంబ్లీలో విక్రమ్ గౌడ ఎన్‌కౌంటర్‌ను ప్రకటించారు. కబ్బినలే అటవీప్రాంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురు కాల్పుల్లో విక్రమ్‌గౌడ చనిపోయాడని ధృవీకరించారు. మరో ముగ్గురు సహచరులు మాత్రం తప్పించుకోగలిగారని మంత్రి వివరించారు.


**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, M/s సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, M/s సంఘీ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ జిప్ ఫాస్టెనర్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, M/s సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్, M/s సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్ & M/s సంఘీ పాలీ జిప్స్ ప్రైవేట్ లిమిటెడ్, వారు షెడ్యూల్‌లో పేర్కొనబడిన భూములు, మొత్తం ఎక.652-22 గుంటలు విస్తీర్ణం మా క్లైంట్ M/s సంఘీ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట దాని డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం కలిగినది మరియు డాక్యుమెంట్ నం.7496/2007, తేది: 04.06.2007 కలిగిన విక్రయం యొక్క నమోదిత ఒప్పందం ప్రకారం మా క్లైంట్‌కు అమ్మివేయటానికి ఒప్పందంలోకి ప్రవేశించారు. మరియు మా క్లైంట్‌ను దాని వాస్తవంగాను భౌతికంగాను మరియు ఖాళీగా స్వాధీనం చేసుకోవటానికి విక్రయంతో సహా సదరు భూములతో వ్యవహరించటానికి అన్ని హక్కులు సంక్రమింపచేసారు. సదరు 7 కంపెనీలు మా క్లైంట్ పేరిట ఉన్న సజీవమైన విక్రయ ఒప్పందాన్ని అణచివేస్తూ, ఆ షెడ్యూల్ పేర్కొనబడిన భూములను మా క్లైంట్‌కు నష్టం కలిగించటానికి అమ్మకం, అభివృద్ధి మరియు గనుల తవ్వకం వగైరాలను ఆఫర్ చేస్తున్నారు. సదరు నిజాలు దృష్టిలో పెట్టుకొని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆ షెడ్యూల్ పేర్కొన్న ఆస్తి సంబంధితమైన సదరు 7 కంపెనీలతో ఎటువంటి లావాదేవీలలోకి ప్రవేశించవద్దని మరియు సంప్రదింపులు చేయవద్దని హెచ్చరించటమైనది. ఈ బహిరంగ ప్రకటన ప్రకటించినప్పటికీ ఎవరైనా వ్యక్తి సదరు కంపెనీలతో ఆ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఆస్తి విషయమై లావాదేవీలు జరిపినట్లయితే, వారు స్వంత రిస్క్ మరియు ధరలకు వారే బాధ్యత వహించే విధంగా చేస్తున్నారని హెచ్చరించడమైనది.

షెడ్యూల్ ఆస్తి

M/s సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరింపబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెంలు.661 & 571చే కవర్ అయివున్న ఎక. 26.32 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు.385, 397 & 402 కవర్ అయివున్న ఎక.31.35 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ జిప్ ఫాస్టెనర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు510, 508, 422 & 440చే కవర్ అయివున్న ఎక.28.27 గుంటలు కొలతల భూమి.

M/s సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు 397, 417, 380, 381, 382, 384, 386, 367, 389, 390, 391, 393, 394, 395, 396, 398, 399, 401, 403, 404, 407 & 416చే కవర్ అయివున్న ఎక.71.02 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ ప్లాంటేషన్స్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగా రెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నంలు.22, 416, 428 & 430చే కవర్ అయివున్న ఎక.33.33 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.లు.357, 362, 423, 425, 426, 514, 515, 523, 524, 525, 533, 534, 535, 536, 538, 539, 540, 541, 542, 544, 577, 578, 579, 580, 581, 598/LU, 610, 577, 578, 579, 580, 581, 422, 430, 517, 519, 556, 575, 576, 432, 22, 375/EE, 409/E, 411/E, 412/EE, 537 & 439చే కవర్ అయిన ఎక.457.17 గుంటల కొలతల భూమి.

M/s సంఘీ పాలీ జిప్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, కోహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.498చే కవర్ అయిన ఎక.2.36 గుంటల కొలతల భూమి.

సం/- టి. రాధాకిషన్ రావు
న్యాయవాది
TS/2772/1994
ప్లాట్ నెం.26, H.No.2-3-930, రోడ్ నెం.2,
అరుణోదయ కాలనీ, నాగోల్,
హైదరాబాద్-500 068,
ఫోన్: 986659901

ప్రదేశం : హైదరాబాద్
తేది : 19.11.2024

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా M/s. సంఘీ ఇండ్రస్ట్రీస్ లిమిటెడ్, M/s. సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్, మరియు M/s. సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు షెడ్యూల్‌లో పేర్కొనబడిన భూములు ఎక. 1123-17 గుంటలు విస్తీర్ణం మా క్లైంట్ M/s. సంఘీ సెజ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట దాని డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం కలిగినది మరియు డాక్యుమెంట్ నం. 7497 యొక్క 2007 తేదీ 04.06.2007 కలిగిన విక్రయం యొక్క నమోదిత ఒప్పందం ప్రకారం మాక్లైంట్‌కు అమ్మివేయటానికి ఒప్పందంలోకి ప్రవేశించారు. మరియు మా క్లైంట్‌ను దాని వాస్తవంగాను, భౌతికంగాను, మరియు ఖాళీగా స్వాధీనం చేసుకోవటానికి విక్రయంతో సహా సదరు భూములతో వ్యవహరించటానికి అన్ని హక్కులు సంక్రమింపచేసారు సదరు 3 కంపెనీలు మాక్లైంట్ పేరిట ఉన్న సజీవమైన ఒప్పందాలను అణచివేస్తూ, ఆ షెడ్యూల్ పేర్కొనబడిన భూములను మా క్లైంట్‌కు నష్టం కలిగించటానికి అమ్మకం, అభివృద్ధి, మరియు గనుల తవ్వకం వగైరాలను ఆఫర్ చేస్తున్నారు. సదరు నిజాలు దృష్టిలో పెట్టుకొని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, ఆషెడ్యూల్ పేర్కొన్న ఆస్తి సంబంధితమైన సదరు 3 కంపెనీలతో ఎటువంటి లావాదేవీలలోకి ప్రవేశించవద్దని మరియు సంప్రదింపులు చేయవద్దని హెచ్చరిండమైనది. ఈ బహిరంగ ప్రకటన ప్రకటించినప్పటికీ ఎవరైనా వ్యక్తి, సదరు కంపెనీలతో ఆ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఆస్తి విషయమై లావాదేవీలు జరిపినట్లయితే వారు స్వంత రిస్క్ మరియు ధరలకు వారే బాధ్యత వహించే విధంగా చేస్తున్నారని హెచ్చరిండమైనది.

**షెడ్యూల్ ఆస్తి**

**M/s.** సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారిచే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు : ఎక : **325.12** గుంటలు. **Gts** కొలత భూమి. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం, కొహెడ గ్రామం వద్ద ఉన్న సర్వే నం॥లు 675/AA, 676/AA, 605, 661/RU, 675/A, 676/A, 575/A,575/AA, 576/A, 576/AA, 580/A, 580/AA, 581/A, 581/AA, 582/A, 583/A, 577/A, 577/AA, 578/A, 578/AA, 579/A, 579/AA, 584/A, 590/A, 590/AA, 587/A, 587/AA, 589/AA, 585/A, 585/AA, 586/A, 586/AA, 529, 531, 517, 518, 519, 515, 592, 593, 594, 595, 662, 596/A, 596/AA, 597/A, 597/AA, 610, 570, 571. 542, 556, చే కవర్డ్ అయినవి.

**M/s.** సంఘీ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్ చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు: ఎక : **788.10** గుంటలు. కొలతల భూమి. రంగారెడ్డి జిల్లా, హాయత్‌నగర్ మండలం, కొహెడ గ్రామం వద్ద వున్న సర్వే నం.లు 559, 561, 560, 558, 559, 605, 661/RU, 663, 606/A, 606/AA, 606/E, 662, 552, 553, 554, 555, 562, 574, 602, 601, 680/A, 681/A, 674/A, 673, 678/A, 678/U, 598/A, 598/E, 598/U, 599/AA, 677/A, 677/AA, 678/RUU, 678/LU, 679/AA, 679/E, 679/EE, 682/A, 682/EE, 682/U, 682/UU, 597/A, 597/AA, 597/U, 680/AA, 680/E, 679/EE, 682/A, 682/EE, 682/U, 682/UU, 597/A, 597/AA, 597/U, 680/AA, 680/E, 680/EE, 680/U, 680/UU, 680/RU, 680/RUU, 680/LU, 681/E, 681/EE, 681/U, 678/A, 678/AA, 678/E, 678/EE, 678/UU, 678/RU, 674/U, 674/UU, 674/RU, 674/RUU, 674/LU, 681/A, 681/AA, 674/A, 674/E, 674/EE, 677/E, 677/EE, 677/U, 677/UU, 677/RU, 677/RUU, 677/LU, 569/A, 572/A, 569/AA, 572/AA, 684, 673, 634, 690/AA, 686/AA, 687/AA, 690/AA, 690/AA, 691, 692, 693, 695, 568, 567, 609, 659, 665, 660, 632, 633, 608, 596/A, 596/AA, 596/E, 596/EE, 596/U, 596/UU, 596/RU, 596/RUU, 596/LU, 597/E, 597/EE, 597/UU, 597/RU, 597/RUU, 597/LU, 677/A, 677/AA, 685, 573, 689, 666, 668, 651, 652, 543, 551, 712, 713, 715/A, 716/A, 717/AA, 714/A, 566, 591, 592, 593, 510, 557, 506, 545, 546, 532, 607, 513, 569/A, చే కవర్డ్ అయినవి.

**M/s.** సంఘీ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌చే అమ్మివేయడానికి అంగీకరించబడిన భూములు : ఎక : **9-32** గుంటలు. కొలత భూమి, రంగారెడ్డి జిల్లా, హాయత్‌నగర్ మండలం, కొహెడ గ్రామం వద్ద వున్న సర్వే నం.లు 569/A, చే కవర్డ్ అయినది.

సం/- టి.రాధాకిషన్ రావు
న్యాయవాది
ప్లాట్ నెం. 26, రోడ్ నెం.2,
అరుణోదయ కాలనీ, నాగోలు,
హైదరాబాద్ - 500 068
సెల్ : 9866599013.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 19.11.2024

# భూసంస్కరణలతో దున్నేవాడికి భూమి పంచిన ఇందిర



మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కాన్ఫరెన్స్‌హాల్‌లో 'ఇండియా గుండెచప్పుడు ఇందిర' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, కోదండరెడ్డి తదితరులు

## వ్యవసాయ ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాత వార్త:** భూసంస్కరణలతో ఇందిరా గాంధీ దున్నేవాడికి భూమిని పంచిన అపూర్వమైన వ్యక్తి అని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ ప్రతిభా పురస్కరాల కార్యక్రమంలో ఇండియా గుండెచప్పుడు ఇందిర పుస్తకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భగా భటి విక్ర మార్క మాట్లాడుతూ భూ సంస్క రణలు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి దేశం నుంచి పేదరికం పారదోలేందుకు ఇందిరాగాంధీ తీవ్రంగా అంకితభావంతో కృషిచేశారని అన్నారు. దేశంలో ఆహార ఉత్పత్తి పెరగడానికి ఆమె చేసిన భూసంస్క రణలు, బహుళార్థక సాధక ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయడం వల్లే అని ఆయన అన్నారు. పంచవర్షప్రణాళికలు, వ్యవసాయ సంతులిత అభివృద్ధి సబ్సిడిలు వంటి అనేక రాయితీలను ఆయా రంగాలకు ప్రకటించి ప్రజలను ఉత్పత్తిశక్తులుగా తయారించడానికి ఆమె ప్రోత్సహం ఇచ్చిందని అన్నారు. టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ తరువాత దేశంను గొప్పగా పరిపాలించిన వ్యక్తి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఇందిరాగాంధీ మాత్రమే అన్నారు. ఆమె ధైర్యసహాసాలతో తీసుకున్న నిర్ణయాలు చివరికి ఆనాటి ప్రతిపక్షనే వాజయపాయ్ దుర్గాదేవితో పోల్చుతూ కొనియడారని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్యాంకుల జాతీయకరణ రాజభరణాలు రద్దు వంటి వి ఆమె చేశారని ఆయన తెలిపారు. రైతు కమిషన్ తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి మాట్లాడుతూ రైతును ఆర్థింగా బలోపేతం చేసి రాజుగా చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు. రైతులకు 18వేల కోట్ల రుణాలు మాఫీచేశామని ఆయన తెలిపారు. రైతుభరోసా కూడా త్వరలోనే వేస్తామని ఆయన తెలిపారు. ధరణి పోర్టల్ తప్పుల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

## రేపటి వరకు ఎప్‌సెట్(బైపిసి) స్పాట్ అడ్మిషన్లు

### సాంకేతిక విద్యా కమిషనర్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బైపీసీకి చెందిన వారికి ఎప్‌సెట్–2024(బైపీసీ) ద్వారా ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు చేయగా.. సీటు పొందిన వారు ఇప్పటికే కాలేజీల్లో చేరారు. అయితే మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లను చేపట్టనున్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసం ఈ నెల 21 వరకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, ఎప్ సెట్(బైపీసీ)–2024 అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సీట్ల కేటాయింపును చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 10,692 మందికి సీట్లను కేటాయించారు. ఎప్‌సెట్(బైపీసీ) ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీట్లలో 96.7 శాతం సీట్లను కేటాయించారు. బీ–ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)–2024 కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న విషయం తెలిసిందే. మొత్తం 10,854 సీట్లలో మొదటి విడతలో 10,436 సీట్లు కేటాయించగా.. మరో 418 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫైనల్‌ఫేజ్ నాటికి.. రాష్ట్రంలో 11,060 సీట్లు అందుబాటులో ఉండ గా.. వాటిలో 10,692 సీట్లను కేటాయించారు. మరో 368 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

## పిడిఎస్ బియ్యం నియంత్రణలో పౌర సరఫరాల శాఖ ఘనత

### కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు మంత్రి ఉత్తమ్ అభినందన

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** పిడిఎస్ బియ్యం కంట్రోల్‌లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమైనవని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా పిడిఎస్ బియ్యం కంట్రోల్‌లో ఐసిఆర్ఈఆర్ అధ్య యనం చేయగా తెలంగాణలో అతితక్కువగా పిడిఎస్ బియ్యం దారి తప్పి పోతున్నట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. పిడిఎస్ బియ్యంతో 2.8 కోట్ల మంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని దీనికి అదనంగా అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం వసతిగృహాలకు చెందిన 49 లక్షల మంది లబ్ధి పొందు తున్నారని తెలిపారు. డిఎస్‌చౌహాన్ కమిషనర్ బృందం సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన కితాబు ఇచ్చారు.

## నేడు రాజకీయ పార్టీలతో డెడికేటెడ్ కమిషన్ ప్రత్యేక సమావేశం

### బిసి సంఘాలు, మేధావులతోనూ కమిషన్ పరస్పర భేటీలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నేడు(బుధవారం) రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం కానుంది. రాజకీయ పార్టీలు రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్లపై తమ అభిప్రాయాలను చెప్పడానికి కమిషన్ నేడు సమయం కేటాయించింది. రాజకీయ పార్టీలు నోటిమాటగా చెప్పడం కాకుండా స్పష్టంగా వారు చెప్పదలుచుకున్న విష యాలను రాతపూర్వకంగా డెడికేటెడ్ కమిషన్‌కు ఇవ్వడానికి అవకాశం కల్పిం చింది. రాజకీయ పార్టీలతోపాటు బీసీ సంఘాల ప్రతినిధులు, బీసీ మేధా వుల కోసం ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తున్నామని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం లోని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమతమ అభిప్రాయాలను కమిష న్‌కు ఆయన సూచించారు. ఇప్పటికే గతంలో రెండురోజులపాటు హైదరాబాద్‌లో బహిరంగ విచారణ నిర్వహించగా.. తర్వాత జిల్లాల్లోనూ పర్యటన చేశారు. జిల్లాల్లో అనూహ్యస్పందన వచ్చినట్టు వారు తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వచ్చి వారి వారి అభిప్రాయాలు తెలియజేస్తున్నారని తెలిపారు. మంగళవారం కమిషన్‌కు వివిధ బిసి సంఘాలు వినతి పత్రాలు అందించాయి.

## రేవంత్ నోటి నుండి బూతులు తప్ప నీతులు రాలేదు: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. చేతగానోనికి మాటలెక్కువ.. చేవలేనోనికి బూతులెక్కువ అన్నట్లు రేవంత్ రెడ్డి పరిస్థితి ఉందని హరీశ్‌రావు విమర్శించారు. పదకొండు నెలల పాలనలో ఆయన నోటి నుండి బూతులు తప్ప నీతులు రాలేదు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని చేసిందేమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేక ఎప్పటి లాగే పిచ్చి మాటలు వదిలిండు. ఇక నువ్వు ఎంత గింజుకున్నా లాభం లేదు. అశోక్ నగర్ నుంచి లగచర్ల దాకా, రైతుల నుండి లంబాడి బిడ్డల దాకా నువ్వు చేసిన ఘోరాలు సమసిపోవు. తెలంగాణ ప్రజలు మరిచిపోరు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. నువ్వు కేసీఆర్.. కేసీఆర్ అంటూ కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపంపోదు. కేసీఆర్‌వంటి గొప్పవ్యక్తి జీవితంలో అర్థం కాదు. తొక్కు కుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులను తొక్కినవు. షార్ట్‌కట్‌లో అధికారం చేజిక్కించుకొని ప్రజలను తొక్కుతున్నవు. నీ వదురుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేది ఏమీలేదు. నీ దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నాం అని హరీశ్‌రావు అన్నారు.

## పెరిగిన ఎరువుల ధరలు

### బస్తా డిఎపిపై రూ.300 పెంపు

### రూ.50 పెరిగిన నానో యూరియా

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో డ్రై అమ్మోనియమ్ ఫాస్పేట్ (డిఎపి) ఎరువు ధర భారీగా పెరిగింది. బస్తాకు 300 రూపాయలు పెరగడంతో రైతులకు పెనుభారంగా మారింది. ఇదే సమయంలో నానో యూరియాకు 50 రూపాయలు పెరుగుదల చోటు చేసుకుంది. దిని తగినట్లుగా పలువురు వ్యాపారులు డిఎపిని బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా బ్లాక్ చేసి వాటిని దాదాపు 500 రూపాయలు పెంచి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 కిలోల బస్తా డిఎపి 1,350 రూపాయలు ఉండగా, దాన్ని 1,650 రూపాయలకు పెంచారు. అది కూడా చాలా చోట్ల స్టాక్ లేదని బోర్డులు పెట్టారు. ఈ 300 రూపాయల పెంపు పాత స్టాక్‌కు వర్తించదని మార్క్‌ఫెడ్ అధికారులు స్పష్టం చేస్తుండగా, వ్యాపారులు మాత్రం పెంచిన రేట్లతో అమ్ముతున్నారు.

## బ్యాంకులను జాతీయాకరణ ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధిదే

### ఘనంగా నివాళులర్పించిన బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** దేశంలో బ్యాంకులను జాతీ యీకరణ చేసి.. తద్వారా పేదలు కూడా రుణం పొందేలాగా చేసిన ఘనత దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధికే దక్కుతుందని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. భారతదేశపు మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి దివంగత ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా మంగళవారం ఖమ్మం లోని ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ సేవలను స్మరించు కున్నారు. ఖమ్మం జిల్లాలో బీసీ కమిషన్ బహిరంగ విచారణ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందరాగాంధీ భారత దేశానికి చేసిన సేవలు ముఖ్యంగా బడుగు బహీనవర్గాలకు చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. బ్యాంక్‌లను జాతీయం చేసి, పేదవాడు కూడా బ్యాంక్‌ల నుండి రుణాలను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. వారి హయాంలోనే రుణమేళాలు నిర్వహించి చిన్నచిన్న వ్యాపారస్తులకు రుణాలు మంజూరుచేసి వారికి ఆసరాగా నిలబడ్డారని గుర్తు చేశారు.

## లగచర్లలో దాడి చేయించిన వాళ్లే ఢిల్లీ వెళ్లి హడావిడి

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** లగచర్ల దాడి చేయించినవాళ్లే ఢిల్లీలో హడావిడి చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అల్లుడి కంపెనీ కోసం భూ సేకరణ అంటూ సీఎం కుటుంబాన్ని బదనాం చేయడానికి కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెపుతు న్నాడని పరిగి ఎమ్మెల్యే డా. టి.రామ్‌మోహన్‌రెడ్డి అన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో మంగళ వారం మాట్లాడుతూ లగచర్లలో ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా తీసుకోలేదని ఆయన తెలిపారు. భూ సేకరణకు సంబంధించి బీఆర్ఎస్ అస త్యాలను ప్రచారం చేస్తోందికలెక్టర్ మీద జరిగిన దాడిలో ప్రధాన నిందితుడి సురేష్‌ను కేటీఆర్ కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. భూసే కరణకు సంబంధించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని ఆయన అన్నారు. డ్రామా ఆర్టిస్ట్ సురేష్ కలెక్టర్ మీద దాడి జరిగేలా చేశాడని ఆయన తెలిపారు. 10 నిమిషాలు రండి అంటూ కలెక్టర్‌ను దాడి జరిగిన ప్రాంతానికి సురేష్ తీసుకెళ్లాడని ఆయన వివరించారు. లగచర్ల ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు ఎస్సీ 14మంది బీసీ లు పోలీసులు నిర్బంధించారని ఆయనతెలిపారు. మొత్తం భూ సేకరణ చేయాలనుకుంటున్న దానిలో 11 శాతం మాత్రమే ఎస్టీ వర్గాల వారిది ఉందని ఆయన తెలిపారు. ఒక్కో కుటుంబానికి 35 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఆర్టీసీలో సస్పెన్షన్ల గోల

### చిన్నకారణాలకే విధుల నుంచి తొలగిస్తున్నారని ఉద్యోగుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** టీజీ ఆర్టీసీలో ఉద్యోగుల సస్పెన్షన్ వివాదాస్పదంగా మారుతోంది. చిన్న చిన్న కారణాలతో ఉద్యోగం నుంచి తప్పిస్తున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం పోయిన తరువాత కుటుంబ పోషణ భారమైందనీ, ఆసుపత్రి ఖర్చులకూ పైసలు లేని దుస్థితిలో ఉన్నామని బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. తమను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకుని దీనావస్థకు చేరిన కుటుంబాలకు అండగా నిలవాలని సస్పెండైన ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యాన్ని కోరుతున్నారు. టీజీ ఆర్టీసీలో ఐదారేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగైదు వందల మంది వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయారు. వీరందరినీ విధుల నుంచి సస్పెండ్ చేయడం లేదా శాశ్వతంగా తొలగించడం జరిగింది. మద్యం తాగి వాహనం నడపడం, ప్రమాదాలకు కారణం కావడం వంటి కారణాలతో సస్పెండ్ లేదా రిమూవల్ అయ్యారు. అయితే, పొరపాటునో లేక ఇతర కారణాల వల్లనో జరిగిన ఇలాంటి చిన్నచిన్న పొరపాట్లకు తమను బాధ్యులను చేసి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగాలు కోల్పోయిన, సస్పెండైన బాధిత కుటుంబాలు దీనస్థితిలో ఉన్నామంటూ తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, టీజీ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్‌భవన్‌కు, ఆర్టీసీ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

## నేటితో ముగియనున్న టెట్–2 దరఖాస్తు గడువు

### ఇప్పటి వరకు 2,07,765 దరఖాస్తులు

### గడువు పెంచాలని డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)–2024–2కి దరఖాస్తు గడువు నేటి(బుధవారం)తో ముగి యనుంది. టెట్–2కి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. మంగళ వారం సాయంత్రం వరకు 2,07,765 దరఖాస్తులు వచ్చినట్టు టెట్ అధికారులు తెలిపారు. టీజీ టెట్–2024–2కి వచ్చిన దరఖా స్తుల్లో ... పేపర్–1కి 61,930 దరఖాస్తులు రాగా ... పేపర్–2కి 1,28,730 దరఖాస్తులు వచ్చాయి. ఇక రెండింటికి 17,104 దర ఖాస్తులు వచ్చాయి. టెట్–2కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఇప్పటికే ఎడిట్ ఆప్షన్‌కి అవకాశం కల్పించగా.. ఈ నెల 22 వరకు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పించారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో దొర్లిన డాటా తప్పులను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు. ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే 7032901383 నంబర్‌కి గానీ లేదా 9000756178 నంబర్‌లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని అధికారులు సూచించారు.

**గడువును పెంచాలి: డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం**

నేటి(బుధవారం)తో టెట్–2 దరఖాస్తు గడువు ముగియనున్న నేపథ్యంలో.. మరో రెండు, మూడు రోజులు గడువును పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి చేసింది. టెట్–2 ఆన్ లైన్ అప్లికేషన్స్ గడువు మరో రెండు మూడు రోజులు పెంచాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్ రెడ్డి కోరారు. నిరుద్యోగులు గ్రూప్–3 పరీక్షల హడావిడిలో ఉండి చాలా మంది అభ్యర్థులు టెట్ అప్లై చేయలేదని.. కావున మరో రెండు మూడు రోజులు గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ప్రజావాణికి అందిన 614 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 19, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 614 దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 210 దరఖాస్తులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 112దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 75 దర ఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 65 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 38 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబం ధించి 2 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 112 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నీటిపారుదల శాఖలో పదోన్నతులకు సుముఖత

### ఎక్స్‌టెన్షన్ వద్దు.. ప్రమోషన్ ముద్దు.. నిరసనకు టిజిఒ మద్దతు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖలో పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జ సముఖత వ్యక్తంచేయడంతో "ఎక్స్‌టెన్షన్ వద్దు–ప్రమోషన్ ముద్దు" నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించామని ఎటిఎఇఇ అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జలసౌధలో నిరసన కార్యక్రమానికి ఇంజనీరింగ్‌శాఖలోని అన్ని కేడర్ల ఇంజనీర్లు హాజరై నిరసన వ్యక్తంచేశారు. టిజిఒ సెంట్రల్ ఆర్గనైజర్ ఏలూరి శ్రీనివాసరావు జనరల్‌సెక్రటీర సత్యనారాయణ, అసోసియేట్ ప్రసిడెంట్ శ్యాం, రంగారెడ్డి జిల్లా ప్రసిడెంట్ రామారావు, జలసౌధకు వచ్చి ఇంజనీర్ ఇన్ చీఫ్ అనీల్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎట్టి పరిస్థితిలో ఎక్స్‌టెన్షన్‌కు ఏ పదవి విరమణ పొందిన వారిని రికమండ్ చేయకూడదని వారు ఇఎన్‌సిని కోరారు. డిపార్టుమెంట్‌లో ఒక చీఫ్ ఇంజనీర్ పోస్టుకు పదవికాలం పొడగిస్తే ఆరుగురికి పదోన్నతి ఆగుతుందని ఆయన అన్నారు. ఎక్కువ కాలం ఒకే కేడరల్‌లో పనిచేసిన కూడా సుమారు 200 మంది వరకు పదోన్నతులు రాకుండా ఇబ్బంది పడుతున్నారని బండి శ్రీనివాస్ గుర్తుచేశారు. సెక్రటేరియట్‌లో నీటిపారుదలశాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జకు వినతి పత్రం ఇచ్చారు. మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఖాళీగా ఉన్న పోస్టులలో పదోన్నతులకు ఏర్పాటు చేస్తామని ఏలాంటి ఆందోళనలు నిరసనలు చేయకుండా విధులు నిర్వహించాలని సెక్రటరీ వారిని ఆదేశించారు. ఎటిఎఇఇ సెక్రటరీ నాగరాజు ఉద్యమానికి మద్దతు పలికిన ఇతర సంఘాలకు కూడా అభినంధనలు తెలిపారు. ఎక్స్‌టెన్షన్ వద్దు ప్రమోషన్ ముద్దు అనే కార్యక్రమం నిరంతరం ఉంటుందని ఇక ఎవరికి ఎక్స్‌టెన్షన్ ఇచ్చినా నిరసనలు చేపడుతామని తెలిపారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో భారీ–చోరీ

### రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణ




**రాయపర్తి, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలో భారీ చోరీ జరిగింది. ఎస్‌బీఐ బ్యాంకులోని లాకర్‌లో రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణకు గురైంది. దీంతో బ్యాంకు సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో ఈ భారీ దొంగతనం జరిగింది. గ్యాస్ కట్టర్ సాయం బ్యాంకు కిటికీలను కట్ చేసి లోపలికి చొరబడిన దొంగలు లాకర్‌లోని బంగారన్ని ఎత్తుకెళ్లి పోయారు. లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు బ్యాంకు సిబ్బంది యథావిధిగా బ్యాంకుకు వెళ్లారు. అయితే బ్యాంకు షెట్టర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూడగా.. వస్తువులు, ఫైల్స్ చిందర వందరగా పడి ఉన్నాయి. తీవ్ర భయాందోళనకు గురైన బ్యాంకు సిబ్బంది ఆలస్యం చేయకుండా పోలీసుల సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు వెనుక వైపున ఉన్న కిటికీని గ్యాస్ కట్టర్ సాయంతో తొలగించి లోపలికి చొరబడినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంకు ఊరు చివరన నిర్మానుష్య ప్రాంతంలో ఉండటంతో చోరీ చేయటం దుండగులకు సులభమైంది. బ్యాంకు లోపలికి చొరబడిన దొంగలు లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కేజీల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. చోరీకి గురైన బంగారం విలువ దాదాపు రూ.7 కోట్లు ఉంటుందని అంచనా. గతంలో కూడా ఓసారి ఇదే బ్యాంకులో చోరీకి దుండగులు విఫలయత్నం చేశారు. ఈసారి మాత్రం మాత్రం పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మండల కేంద్రంలోని పలు సీసీటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయన్న విషయం తెలుసుకున్న ఖాతాదారులు భారీగా బ్యాంకు వద్దకు చేరుకున్నారు. అక్కడ బాధితులు ఆందోళన వ్యక్తం చేయడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

## జిఒ 29ను రద్దు చేయండి

### రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన గ్రూప్–1 అభ్యర్థులు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాజ్యాంగ మౌలిక సూత్రాలకు, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేకంగా నిరుద్యోగుల ఆశయాలను కాలరాస్తు జీవో 55 కి బదులు తీసుకువచ్చిన జీవో 29 ని రద్దు చేయాలని గ్రూప్ 1 అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం పలువురు గ్రూప్ 1అభ్యర్థులు తమగోడును వినిపించారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జీవో 29కి అనుగుణంగా గ్రూప్1 ఫలితాలను డిసెంబర్ 9వ తేదీ విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారు ఇది పూర్తిగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కి వ్యతిరేకమని, ఒకవేళ ఫలితాలను విడుదల చేస్తే నిరుద్యోగులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలో గత పది సంవత్సరాలుగా గ్రూప్1 కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు జీవో 29తో నష్టపోతున్నారు అని గుర్తించి దాన్ని రద్దు చేస్తూ జీవో 55ను తిరిగి తీసుకువచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాల్సిందిగా వారు కోరారు.

## కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్

### దేశంలోనే తొలి ప్లాంట్‌గా ముందడుగు

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** పర్యావరణహిత చర్యల్లో భాగంగా మొట్టమొదటి సారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుండి మిథనాల్‌ను ఉత్పత్తి చేసే దిశగా సింగరేణి కాలరీస్ మరో ముందడుగు వేసింది. సంస్థ నిర్ణయంతో దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంటుగా సింగరేణి నిలవనుంది. ఇందులో భాగంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డైయాక్సైడ్‌ను సేకరించనుంది. దీన్ని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్‌లో చేపట్ట నుంది. ఈ ప్లాంట్ పూర్తయిన తదుపరి రోజుకు 180 కేజీల మిథనాల్ తయారవుతుందని అంచనా. ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్రారంభమై, డిసెంబరు నెలాఖరు నాటికి పూర్తవుతుందని సింగరేణి సింఎడి ఎన్ బలరాం ఒక ప్రకటనలో వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గ మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకూ వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు.



## లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఎంపి ఈటల రాజేందర్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి(జాతీయ మానవ హక్కుల సంఘం) ఎంపీ ఈటల రాజేందర్ ఫిర్యాదు చేశారు. రైతులను పోలీసు కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేశారని. ఇప్పటికీ పోలీసులు, అధికార పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని జాతీయ మానవ హక్కుల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందాలను లగచర్లకు పంపించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. కమిషన్ కూడా సానుకూలంగా స్పందించిందని ఈటల రాజేందర్ తెలిపారు. కాగా, మహిళా సంఘాల జేఏసీ నేతలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం వికారాబాద్ జిల్లాలోని లగచర్లకు వెళ్తుండగా మంగళవారం బొమ్రాస్ పేట మండలం తుంకిమెట్ల గ్రామం వద్ద మహిళా సంఘాల జేఏసీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. మహిళా సంఘాల జేఏసీ నేతలు సంధ్య, పద్మజా షా, ఝాన్సీ, అనసూయ, సజయ సహా పలువురిపై దాడికి పాల్పడ్డారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం కాలేజీల నిరవధిక బంద్

### ఒయు పరిధిలో కొనసాగిన సెమిస్టర్ పరీక్షలు

### ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల చర్చలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన నిరవధిక బంద్‌ను కొనసాగి స్తుండగా.. ఉస్మా నియా యూనివర్సిటీ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభం కావల్సిన సెమిస్టర్ పరీక్షలను కొనసాగించినట్టు ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. అయితే రాష్ట్రంలోని మిగిలిన యూనివర్సిటీల్లో ప్రస్తుతం సెమిస్టర్ పరీక్షలు లేకపోవడం.. మంగళవారం ఓయూ పరిధిలోనే ఉండటంతో.. కాలేజీల యాజమాన్యాలతో ఉన్నత విద్యా మండలి చైర్మన్ చర్చలు జరిపారు.

చర్చల సందర్భంగా ఈ నెల 23న ముఖ్యమంత్రితో చర్చించి రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఓయూ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభమైన పరీక్షలను కొంత ఆలస్యంగా ముగించారు. అయితే ముఖ్య మంత్రితో ఈ నెల 23న చర్చలు జరిపి సమస్య పరిష్కారం కాకపోతే.. తాము ఇప్పటికే నిర్ణయించుకుని మిగిలిన యూనివర్సిటీల్లో కొనసాగిస్తున్న నిరవధిక బంద్‌ను కొనసాగి స్తామని తెలంగాణ పీజీ, డిగ్రీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రకటించింది. ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో చర్చలు సఫలం మయ్యాయని.. మంగళవారం నుంచి జరిగే యూజీ పరీక్షలు యధావిదిగా నిర్వహించ బడుతున్నాయని ఉన్నత విద్యా మండలి ప్రకటించింది.

## వడ్డీలేని రుణాలతో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

### మహిళలకు యేడాదికి రూ.20వేల కోట్లు వడ్డీలేని రుణాలు

10వేల ఎకరాలు అసైన్డ్ భూములు ఆక్రమించి అమ్ముకున్న బిఆర్ఎస్ పాలకులు

గాంధీభవన్‌లో ఇందిరాగాంధీ జయంతి నివాళులు

మీడియా సమావేశంలో మాట్లాడిన డిప్యూటీసిఎం భట్టి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికస్వావలంభన చెందడానికి ఏడాదికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలుగా ఇస్తున్నామని,దీనితో స్వయం ఉపాధి పొందడమే కాకుండా వారిని వ్యాపాం వేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో మంగళవారం ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎంపి అనిల్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటంకు పూలమా వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశచరిత్రపై అవగాహన లేని వాళ్ళు కావాలని ఇందిరాగాంధీ చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశాన్ని విభజించి లబ్ధిపొందాలని కోరుకొనేవారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విమర్శించారు. ప్రపంచస్థాయిలో భారత కీర్తిపతాక నిలబడిందంటే అందులో ఇందిరాగాంధీ పాత్ర చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలందరికి సమానత్వం కల్పించాలని భూసంస్కరణలు బ్యాంకుల జాతీయకరణ రాజభరణాలరద్దు 20 సూత్రాల పథకం అమలుతో సమసమాజానికి పునాదులు వేసిన ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన కీర్తించారు. విదేవిధానంలో ఔనత్యాన్ని తీసుకొచ్చ ప్రపంచంలో భారతదేశాన్ని గొప్పగా నిలబెట్టిన ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 24లక్షల ఎరాల్లో అసైన్డ్ భూములను గత ప్రభుత్వం లాక్కొందని అందులో 10వేల ఎకరాల భూమి హైదరాబాద్ పరిసరప్రాంతాల్లోనిదే అని ఆయన తెలిపారు. అభివృద్ధి జరుగాలనే ఆలోచనతో సిఎం రేవంత్‌రెడ్డిఉంటే హింసను ప్రేరేపించి దాడులు చేయాలనే ఆలోచనతో ప్రధాన ప్రతిపక్షం ఉందని భట్టి విమర్శించారు.

## హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం శ్రవణ్‌రావు పిటిషన్ దాఖలు

### ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి పోలీసుల విచారణకు హాజరుకాకుండా అమెరికాకు పారిపోయిన శ్రవణ్‌రావు కోసం నాంపల్లి కోర్టు నాన్‌బెయిల్ వారంట్ జారీ చేయడం తెలిసిందే. అమెరికాలో రహస్యంగా వున్న శ్రవణ్‌రావును భారత్ రప్పించేందుకు పోలీసులు ఎనిమిది నెలలుగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటివరకు ఓ కొలిక్కి రాలేదు. అమెరికాలోనే వున్న ఈ కేసుకు సంబంధించిన మొదటి ముద్దాయి ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పలు సందర్భాల్లో పోలీసులతో మాట్లాడిన ఉదంతాలు వుండగా శ్రవణ్‌రావు మాత్రం తన ఆచూకీని కూడా తెలియ నివ్వలేదు. దీంతో అమెరికాలో వున్న శ్రవణ్‌రావును అరెస్టు చేసేందుకు ఓవైపు నాంపల్లి కోర్టు నుంచి నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ చేయించిన పోలీసులు ఇదే సమయంలో ఇంటర్‌పోల్ సహాయంతో రెడ్ కార్నర్ నోటీసు జారీచేసే ప్రయత్నం కూడా వేగవంతం చేశారు. ఇవన్నీ ఓవైపు కొనసాగుతున్నవేళ శ్రవణ్‌కుమార్ తరపున ఆయన న్యాయవాది అనూహ్యంగా హైకోర్టులో మంగళవారం ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తన క్లయింట్ అమాయకుడని, అన్యాయంగా కేసులో ఇరికించారని, పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేలా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని శ్రవణ్‌కుమార్ తరపు న్యాయవాది తన పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారించిన హైకోర్టు పోలీసులకు కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీచేసి విచారణను వాయిదా వేసింది.

## సిబిఎస్ఇ పరీక్షలపై సోషల్‌మీడియా ప్రచారం నమ్మవద్దు

### బోర్డు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** వచ్చే యేడాది జరుగనున్న 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై సిబిఎస్ఇ స్పందించింది. 2025లో 10, 12 తరగతులకు నిర్వహించే బోర్డు పరీక్షల్లో 15 శాతం సిలబస్ తగ్గించడం, ఎంపిక చేసిన పలు సబ్జెక్టుల్లో ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించబోతున్నారంటూ వస్తోన్న వార్తల్ని బోర్డు కొట్టిపారేసింది. ఇలాంటి ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే యేడాది నిర్వహించే పరీక్షల విధానంలో సిబిఎస్ఇ అలాంటి మార్పులేమీ చేయలేదని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. 2025 బోర్డు పరీక్షలకు సంబంధించి తాము అలాంటి నోటిఫికేషన్ ఏదీ విడుదల చేయలేదని క్లారిటీ ఇచ్చింది. ఈ పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమ అధికారిక వెబ్‌సైట్‌లోనే వెల్లడిస్తామని తెలిపింది. అందువల్ల తప్పుదోవ పట్టించే ఇలాంటి సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది. ఇదిలా ఉండగా సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు సంబంధించిన డేట్‌షీట్లను త్వరలోనే బోర్డు విడుదలచేయనుంది. సాధారణంగా నవంబర్ నాటికి ఈ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంటారు. గత ట్రెండ్స్ బట్టి చూస్తే ఈసారి కూడా ఫిబ్రవరి 15నుంచే సిబిఎస్ఇ బోర్డు పరీక్షలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## రేపు మంత్రులతో డిప్యూటీ సిఎం భట్టి ముఖాముఖీ

**హైదరాబాద్ నవంబరు 19, ప్రభాతవార్త:**గాంధీభవన్ ఇందిరాభవన్‌లో మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో గురువారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మంత్రులతో ముఖాముఖీ ఉం టుంది. అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఉంటుంది. బుధవారం జరగాల్సిన మంత్రులతో ముఖాముఖీ సేవాదల్ కార్యక్రమం ఉన్నందున గురువారానికి వాయిదా వేశారు.

# అంగరంగ వైభవంగా కాళోజి కళాక్షేత్రం ప్రారంభం

### ప్రజాకవి నిలువెత్తు కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

### 4,601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### కాళోజీపై నిర్మించిన లఘుచిత్రాన్ని వీక్షించిన రేవంత్‌రెడ్డి





**ప్రభాతవార్త బాలసముద్రం, నవంబరు 19 :** అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్య మంత్రి స్వీకరించారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపణలు ప్రారంభోత్స వాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తులో కాలోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపషయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలోషిప్ సభ్యులు, స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలుదేరారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణా, బీసీ వెల్ఫేర్పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, కూడా చైర్మన్ ఇనుగాలా వెంకట్రాంరెడ్డి, ఎంఎ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేలు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమోయ్‌కుమార్ తర్వాత కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులను విచారించనున్న ఇడి!

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్ నవంబరు 19, ప్రభాతవార్త:** ఐఎఎస్ అమోయ్ కుమార్ ను విచారిస్తున్న ఇడి త్వరలోనే కేసీఆర్, కేటిఆర్ హరీశ్‌రావులను విచారి స్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మంగళవారం మాట్లాడుతూ కేటీఆర్ జైల్ కు పోవడం ఖాయమనే సీఎం రేవంత్ రెడ్డి ని బాధనాం చేయాలని చేస్తుండు అని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌ల చిట్టా అంతా నా దగ్గర ఉంది. త్వరలో వాళ్ల చిట్టా అంతా బయటపెడతా అని ఆయన హెచ్చరించారు. కేటిఆర్ బుద్ధిమంతులమని ఢిల్లీలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కలిశారని అని ఎద్దేవా చేశారు. మీరు బుద్ధిమంతులు కాదు లుచ్చా మంతులు అని దూషించారు. లగచర్లకు నకిలీ రైతులను పంపి అధికా రులపై దాడులు చేయించారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి మంచి పేరు వస్తే పుట్టగతులు ఉండవని దాడులు చేయించారు అని ఆరోపించారు. మీరు 4 లక్షల ఎనిమిది వేల 90 ఎకరాల దళితుల, గిజరిజ భూములు తీసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ భూములు గుంజుకున్న దాంట్లో హరీశ్‌రావు, కేటిఆర్ ఉన్నారు కదా! కేటీఆర్ రాష్ట్రాన్ని వెలిగించినట్లు మాట్లాడారు.. మీరు రాష్ట్రాన్ని వెలిగించలేదు నిండా ముంచారని ఆయన విమర్శించారు. ఢిల్లీలో దళిత, గిరిజన రైతులతో మాట్లాడిస్తే బాగుండేది అని ఆయన అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే అమరవీరుల స్తూపం దగ్గర కూర్చొని తెలంగాణ ప్రజలకు చెపుదామా మీ బండారం ఏంటో తెలుద్దామా? కేసీఆర్ పది సంవత్స రాలు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారు. కేసీఆర్ ఇందిరాగాంధీ ఇచ్చిన అసైన్డ్ భూములను కూడా గుంజుకున్నారు. నన్ను గెలిపిస్తే 12 వేల ఎకరాలు రావని పది ఇవిఎం మిషన్లు పని చేయట్లేదని 310 ఓట్లతో నన్ను ఓడగొట్టారు. కాంగ్రెస్ రైతుల భూములను బలవంతంగా గుంజుకోదు. ముఖ్యమంత్రి టైం అడిగితే బీజేపీ టైం ఇవ్వదు కేటిఆర్‌కు ఎందుకు టైం ఇస్తుంది కేటీఆర్ జైల్‌కు పోవాల్సిందికానీ కేంద్రమంత్రి కాళ్లమీదపడి అరెస్ట్ ఆపమని ప్రాధేయపడ్డాడు అని ఆయన వివరించారు.



## లగచర్లలో అధికారులపై దాడి ఘటన కుట్రదారులపై కఠినచర్యలకు ఆదేశించండి

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ఉద్యోగ సంఘాల జెఎసి వినతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రభుత్వ అధికారులపై రైతుల మాటున దాడి చేసిన దోషులు, దాడికి ప్రేరేపించిన కుట్రదారులపై కఠిన చర్యలకు ఆదేశించాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ ఉద్యోగుల జెఎసి నేతలు కోరారు. జెఎసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో మంగళవారం జెఎసి నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లగచర్ల ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను గవర్నర్‌కు వివరించారు. రైతుల మాటున కొందరు దుండగులు అధికారులపై దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకూ విస్తరించే ప్రమాదం ఉందనే ఆందోళన ఉద్యోగుల్లో నెలకొని ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతుల మాటున అధికారులపై దాడికి పాల్పడ్డ దుండగులపై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలనీ, అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు భద్రత కోసం వారు సురక్షిత వాతావరణంలో స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించేలా అధికార వర్గాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జేఏసీ నాయకులు విన్నవించిన ప్రతీ అంశాన్ని సావధానంగా విన్న గవర్నర్ తదుపరి చర్యలకు సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు డా. నిర్మల. కుమారస్వామి, రామ కృష్ణ, రాములు, రమేష్, దర్శన్, పూల్‌సింగ్, మహిపాల్ రెడ్డి, అంజయ్య, రాబర్ట్ పాల్గొన్నారు.

# ఇంటి భోజనం.. ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలి

### పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** బిఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. చర్లపల్లి జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలన్న పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు తోటి ఖైదీలతో కాకుండా నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని జైలు సూపరింటెండెంట్‌కు హైకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా నరేందర్‌రెడ్డికి ఇంటి భోజనం అందించేలా అనుమతించాలని స్పష్టం చేసింది. నాలుగు రోజుల క్రితం చర్లపల్లి జైలులో తనను ప్రత్యేక బ్యారక్‌లో ఉంచాలంటూ పట్నం నరేందర్‌రెడ్డి హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టు రిజిస్ట్రీకి పిటిషన్‌ను సమర్పించారు. నేరస్థులు ఉండే బ్యారక్‌లో పట్నం నరేందర్ రెడ్డిని ఉంచారని పిటిషన్‌లో తెలిపారు. నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది హౌజ్‌మోషన్ పిటిషన్‌లో కోరారు. తొలుత పిటిషన్‌ను హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలించి తిరస్కరించారు. తాజాగా నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని న్యాయస్థానం జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలిచ్చింది. కాగా మరోవైపు తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తన న్యాయవాదుల ద్వారా కోర్టుకు అఫిడవిట్ పంపించారు. బిఆర్ పార్క్ వద్ద వాకింగ్ చేస్తున్న తనను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోని వికారాబాద్ జిల్లా డిటిసికి తీసుకెళ్లారని పట్నం నరేందర్‌రెడ్డి కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో తెలిపారు. ఆ సమయంలో పోలీసులు తన స్టేట్‌మెంట్ అసలు తీసుకోలేదని చెప్పారు.

కేవలం కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందే కొన్ని పేపర్లపై తన సంతకాలు తీసుకున్నారని పట్నం నరేందర్‌రెడ్డి అఫిడవిట్‌లో వివరించారు. అరెస్టుకు ముందు తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని, అక్రమంగా ఈ దాడి కేసులో తనను ఇరికించారని అన్నారు. తన వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలని అఫిడవిట్‌లో కోరారు.

## పిల్లర్లు బయటకు వచ్చి పక్కకు ఒరిగిన ఐదంతస్తుల భవనం

### గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు తెచ్చిన ప్రమాదం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 19, ప్రభాతవార్త:** ఐటి కారిడార్ పరిధిలోని గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. గచ్చిబౌలిలో ఓ నిర్మాణదారుడు కనీస ప్రమాణాలు పాటించకుండా బహుళ అంతస్థుల నిర్మాణం కోసం సెల్లార్ తవ్వడం చుట్టు ప్రక్కల భవనాలను ప్రమాదంలో పడవేసింది. ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా సెల్లార్ తవ్వకం చేపట్టడంతో పక్కనే ఉన్న ఐదంతస్థుల భవనం పిల్లర్లు బయటకు వచ్చి భవనం ఓ వైపుకు ఒరిగిపోయింది. ఏ క్షణంలో భవనం కూలుతుందో తెలియక స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే అధికారులు సంఘటనా స్థలికి చేరుకొని పక్కకు ఒరిగిన భవనంలో ఉన్న వారితో పాటు చుట్టు ప్రక్కల భవనాల్లో నివాసం ఉంటున్న వారిని సైతం ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. గచ్చిబౌలిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్‌లో గల రోడ్డు నెంబరు 1లో కల్వకుల్ల శ్రీను అనే వ్యక్తి 200 గజాల స్థలంలో భారీ బహుళ అంతస్థుల నిర్మాణానికి పనులు చేపట్టాడు. పనుల్లో భాగంగా గత రెండు రోజులుగా సెల్లార్ తవ్వకం పనులు చేపట్టాడు. కాగా ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా, నిర్లక్ష్యంగా సెల్లార్ తవ్వకం పనులు చేపట్టడంతో ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్లాట్ నెంబరు 1639లోని లక్ష్మణ్ అనే వ్యక్తికి చెందిన 5 అంతస్థుల భవనం పిల్లర్లు బయటకు వచ్చాయి. ఎటువంటి రక్షణ గోడలు లేకుండా పక్క భవనానికి ఆనుకొని తవ్వకాలు చేపట్టడంతో మట్టి కుంగి పిల్లర్లు దెబ్బతినడంతో ఐదంతస్థుల భవనం మంగళవారం ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. భవనంలో ఉన్న వారు ఒక్కసారిగా ఆహాకారాలతో భవనం నుంచి బయటకు రాగా, స్థానికులు వెంటనే విషయాన్ని పోలీసులకు, జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న జీహెచ్‌ఎంసీ డిఆర్ఎఫ్ టీమ్, హైడ్రా సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.



# గంజాయి అమ్మకాలు, రవాణాపై ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా

### రికార్డు స్థాయిలో రూ.37 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు దగ్ధం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో గంజాయి అమ్మకాలు, రవాణాపై ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా పెట్టింది. దాడుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ ను పట్టుకోవడంపై నిఘా పెట్టిన ఎక్సైజ్ యంత్రాంగం దాడుల్లో పట్టుబడిన రూ.37 కోట్ల విలువైనే డ్రగ్స్, గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాల్చివేశారు. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో నమోదైన 1030 కేసుల్లో రూ.37 కోట్ల విలువ చేసే గంజాయిని డ్రగ్స్ ను కాల్చివేశారు. ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ మొత్తంలో కాల్చి వేశారు. ఇప్పటి వరకు తెలంగాణలోని 15 జిల్లాల్లో 847 గంజాయి మొక్కలను, 24,690 కేజీల గంజాయిని, 172 కేజీల హాషీష్ ఆయిల్‌ను, 4 కేజీల గంజాయి, చాక్లెట్లను, 223 కేజీల ఆల్ఫోజోలంను, డైజోపామ్ 106 కేజీలను దహనం చేశారు. తెలంగాణలోని 15 జిల్లాలలో ఇప్పటికే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ ను గత రెండు రోజుల నుంచి డిస్పోజల్ చేస్తున్నారు. ఇంకా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 750 గంజాయి మొక్కలు, 1,750 కిలోల గంజాయి, 160 కేజీల హాషీష్ ఆయిల్, వంద గ్రాముల ఎండిఎంఎ, 150 కిలోల మేర ఆల్ఫాజోలం నిల్వ ఉంది. వీటిని కూడా ఈ నెలలో డిస్పోజ్ చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.

**త్వరితగతిన డ్రగ్స్‌ను దహనం చేయిస్తాం : కమలాసన్‌రెడ్డి**

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో చాలా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్ ను, గంజాను డిస్పోజ్ చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి వెల్లడించారు.

ఇంకా కొంతమేర డ్రగ్స్‌ను డిస్పోజ్ చేయాల్సి ఉందనీ, డిస్పోజల్‌తోపాటు గంజా, డ్రగ్స్ రవాణా అమ్మకాలను అరికట్టడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.

**హరికిరణ్‌తో ఉద్యోగ సంఘం నేతల భేటీ**

కొత్త ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్‌ను బేవరేజెస్ కార్పొరేషన్ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరికిరణ్‌ను సన్మానించారు. హరికిరణ్‌ను కలిసిన వారిలో ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షుడు సతీష్, సురేందర్, హన్మంతు, మల్లికార్జున్, విష్ణుప్రియ, రేణుక తదిదరులు ఉన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జిఓ రద్దు

### సెక్షన్ 10ఎ ప్రకారం తీసుకొచ్చిన జిఓ 16ను కొట్టేసిన హైకోర్టు

### ఇప్పటివరకు రెగ్యులరైజ్ అయిన ఉద్యోగులను తొలగించొద్దు

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను హైకోర్టు కొట్టేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొందరు నిరుద్యోగులు హైకోర్టులో పిటిషన్లను దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. జీవో 16 ద్వారా రాష్ట్రంలో సుమారు 5000 మందికి పైగా కాంట్రాక్టు లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించిన విషయం తెలిసిందే. మంగళవారం హైకోర్టులో నిరుద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. జీవోను రద్దు చేసింది. అయితే ఇప్పటికే రెగ్యులరైజ్ చేసిన ఉద్యోగులను తొలగించవద్దని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. ఇకపై రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఇప్పటి నుంచి భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్టప్రకారం చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఇకపై నోటిఫికేషన్ల ద్వారానే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయాలని కోర్టు రాష్ట్ర సర్కార్‌ని ఆదేశించింది. రాష్ట్రంలో సుమారు 40 విభాగాల్లో ఉన్న 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు ఉండగా వారిలో 184 మంది ఒకేషనల్ జూనియర్ లెక్చరర్లు ఉన్నారు. 390 మంది పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్లు, 270 మంది డిగ్రీ లెక్చరర్లు ఉన్నారు. వారు కాకుండా సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలో 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు కూడా రెగ్యులరైజ్ అయిన వారిలో ఉన్నారు.

**కోర్టు తీర్పుపై టిజిఎల్ఎ హర్షం**

రాష్ట్రంలో గత 24 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తూ గత సంవత్సరంలో రెగ్యులరైజ్ అయిన తమకు అనుకూలంగా హైకోర్టు తీర్పు రావడం సంతోషకరమని తెలంగాణ గజిటెడ్ లెక్చరర్ల సంఘం(టీజీఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం అన్నారు . నిరుద్యోగ సంఘాల పేరుతో పలువురు రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించారన్నారు. తమ కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేయడం పట్ల న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. అందుకు సహకరించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వెస్టిండీస్ చివరి టి20 రద్దు

## 3-1తో నెగ్గిన ఇంగ్లండ్

**ఢిల్లీ:** కరేబిన్ పర్యటనలో ఆఖరిదైన 5వ టీ20 మ్యాచ్ రద్దయింది. దీంతో ఇంగ్లండ్ 3-1తో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. సెయింట్ లూసియాలోని గ్రాస్ ఐరెట్‌లో జరగాల్సిన మ్యాచ్ సరిగ్గా 5 ఓవర్లు ముగిశాక వర్షంతో ఆగిపోయింది. అప్పటికే మ్యాచ్ నిలిచే సమయానికి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 44 పరుగులు చేసింది. ఓపెనర్లు లూయిస్ 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 పరుగులతో నాటౌట్‌గాను, పై హోప్ 10 బంతుల్లో 3 ఫోర్లతో 14 పరుగులు చేసి నాటౌట్‌తో అజేయంగా ఉన్నారు. అయితే భారీ వర్షం కారణంగా అవుట్ ఫీల్డ్ అంతా చిత్తడిగా మారింది.. తిరిగి ఆట నిర్వహించలేని పరిస్థితి తలెత్తడంతో ఫీల్డు అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో మొదటి మూడు టీ20 మ్యాచ్‌ల్లో వరుసగా ఇంగ్లండ్ గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో 9 వికెట్లు తీసిన ఇంగ్లండ్ సీమర్ సాకిబ్ మహ్మద్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. ఈ పర్యటనలో ముందు మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. అయితే ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో ఫలితాలు వచ్చిన ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ నెగ్గి, ఫీల్డింగ్ ఎంచుకుని లక్ష్యానినచేరుకుంది.



# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ భారత్ జట్టు ఖరారు

## స్టార్ ఓపెనర్ షఫాలీకి దక్కని చోటు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగనున్న మూడు వన్డేల సిరీస్ కోసం భారత్ మహిళా జట్టు ఖరారైంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) 16 మందితో కూడిన జట్టును ప్రకటించిందిఇ.. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. అదే విధంగా ఎప్పటిలాగే కెప్టెన్‌కు డిప్యూటీగా స్మృతి మందాన వ్యవహరించనుంది. అయితే ఈ జట్టులో భారత్ స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మకు చోటు దక్కలేదు. జట్టు ఎంపికకు షఫాలీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. ఇదే సమయంలో ఆమెను పక్కన పెట్టడానికి గల కారణాన్ని మాత్రం సెలక్టర్లు వెల్లడించ లేదు. షెఫాలీ మాత్రం ప్రస్తుతం ఎద్దగా ఫామ్‌లో లేదనే అభిప్రాయం సెలక్టర్లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో షఫాలీ కేవలం 56 పరుగులు మాత్రమే చేసింది. ఆమె వన్డేల్లో హాఫ్ సెంచరీ సాధించి ఏడాది దాటింది. మరోవైపు హర్లీన్ డియాల్, టిటాస్ సాధులను తిరిగి జట్టులోకి తీసుకున్నారు. హర్లీన్ చివరిగా భారత్ తరపున 20233లో ఆడింది.. అప్పటి నుండి జట్టుకు దూరంగా ఉంటోంది. డిసెంబరు 5న బ్రిస్బెన్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రియా పునియా, జెమిమా రోడ్రిగ్స్, హర్లీస్ డియోల్, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సాధు, అరుంధతిరెడ్డి, రేణుగా సింగ్ ఠాకూర్, సైమా ఠాకూర్ ఉన్నారు.




# పాకిస్థాన్‌కు షాకిచ్చిన భారత్

## అంధుల వరల్డ్ కప్ నుంది వైదొలగిన టీమ్

**ఢిల్లీ:** ఇప్పటికే ఛాంపియన్‌షిప్ ట్రోఫీకై పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చిన భారత్, తాజాగా మరో సారి ఇంకో టోర్నీ నుండి కూడా వైదొలగింది. ఆదేశంలో జరగాల్సిన అంధుల టీ20 వరల్డ్ కప్ నుండి భారత్ జట్టు వైదొలగింది. పాకిస్థాన్‌కు వెళ్లి వరల్డ్ కప్ ఆదేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఇక ఈ టోర్నీకి భారత్ అంధుల జట్టు గుడ్ బై చెప్పింది. ఈ విషయాన్ని మంగళవారం భారత అంధుల క్రికెట్ సంఘం కార్యదర్శి శైలేంద్ర యాదవ్ వెల్లడించారు. ఇప్పటికే పాకిస్థాన్‌లో జరుగనున్న అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు వైదొలగాయి. ఇప్పుడు భారత్ జట్టు కూడా ఈ టోర్నీకి దూరం కావడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయోమయంలో పడింది. కాగా ఈ నెల 23 నుండి పాకిస్థాన్ వేదికగా అంధుల టీ20 వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ మెగా టోర్నీ డిసెంబరు 3వ తేదీతో ముగియనుంది. ఇక గతంలో మూడు సార్లు 2012, 2017, 2022 సంత్సరాల్లో జరిగిన అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది.

# భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవం

## మలేసియాతో డ్రాగా ముగిసిన టోర్నీ

**ఢిల్లీ:** భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవాలు తప్పడం లేదు. ఈ ఏడాది ఒక్క విజయం లేకుండా ముగించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏడాది చివరి మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన కనపర్చినా, చివరకు గెలుపు మాత్రం దక్కలేదు. భారత్, మలేషియా జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫీఫా) స్నేహ పూర్వక అంతర్జాతీయ మ్యాచ్‌లో 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మలేషియా తరపున పావ్లో జోష్ 19వ నిముషంలో గోల్ సాధించగా, భారత్ తరపున రాహుల్ భేకే 39వ నిముషంలో హెడర్ ద్వారా గోల్ కొట్టాడు. రెండో అర్ధ భాగంలో గోల్ చేయడంలో ఇరు జట్లు విఫలమయ్యాయి. అరంభంలో భారత్ దూకుడుగా అడేందుకు ప్రయత్నించింది. తొలి 15 నిముషాల పాటు బంతిఇని తమ అధీనంలోనే ఉంచుకున్న జట్టు కొన్ని సార్లు గోల్ పోస్ట్‌కు చేరువగా వెళ్లగలిగినా, అశించిన ఫలితం మాత్రం దక్కలేదు. అరో నిముసంలో రోషన్, చంగ్లే అందించిన పాస్‌తో ముందుకు దూసుకెళ్లిన లాలెంగ్ మనియా కొట్టిన షాట్ క్రాస్ బార్ మీదుగా దూసుకెళ్లింది. అయితే భారత్ కీపర్ గుర్‌ప్రీతన సింగ్ సంధూ చేసిన తప్పు ప్రత్యర్థికి అధిక్యాన్ని అందించింది. భారత్ బ్యాక్‌లైన్ వద్ద మలేషియాను అడ్డుకునే యత్నంలో సంధూ తన పోస్ట్ వదలి ముందుకొచ్చాడు. వెంటనే చక్కగా బంతిని అందుకున్న పావ్లో జోస్ ఖాళీ నెట్‌పైకి కొట్టడంతో మలేషియా ఖాతాలో తొలి గోల్ చేరింది. తర్వాత కొద్ది సేపటికి ఫౌల్ చేయడంతో రాహుల్ భేకే ఎల్లో కార్డుకు గురయ్యాడు. 28వ నిముషంలో రోషన్ ఇచ్చిన కార్నర్ క్రాస్‌ను అందుకోవడానికి ఎవరూ లేకపోవడంతో భారత్‌కు మంచి అవకాశం చేజారింది. ఈ దశలో కొద్దిసేపు ఇరు జట్లూ హోరాహోరీగా పోరాడాయి. చివరకు భారత్ ఫలితం సాధించింది. బ్రండన్ ఇచ్చిన కార్నర్



పాస్‌ను బాక్స్ వద్ద ఉన్న భేకే నెట్‌లోకి పంపడంతో స్కోరు సమమైంది. దీంతో ఈ ఏడాది మొత్తంగా 11 మ్యాచ్‌లు ఆడిన మన జట్టు 6 పరాజయాలు, 5 డ్రాలు సాధించింది. భారత్ ఫుట్‌బాల్ జట్టు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్పెయిన్‌కు చెందిన మనోలో మార్క్వెజ్‌కు తొలి విజయం ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. భారత్ తమ తర్వాతి అంతర్జాతీయ మ్యాచ్‌ను 2027 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా వచ్చే ఏడాది మార్చిలో ఆడుతుంది.




# ఐపిఎల్ ఆటగాళ్లపై కాసుల వర్షం

## కొనుగోలుకు రూ.641 కోట్లు రెడీ

### యేటా పెరుగుతున్న పర్సు వ్యయం.. ఐపిఎల్ మెగా వేలానికి కౌంట్‌డౌన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మెగా వేలానికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. మరో 72 గంటల్లో మెగా వేలం ప్రారంభం కానుంది. ఇందులో ఆటగాళ్ల కొనుగోలు నిమిత్తం ఫ్రాంచైజీలు కాసుల వర్షం కురిపించనున్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న మెగా వేలంలో 204 స్లాట్‌లను భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈసారి సౌదీలో ఆటగాళ్లపై భారీ కాసుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. ఈ వేలంలో మొత్తం 574 మంది ఆటగాళ్లు పాల్గొనబో తున్నారు. వీరిలో 366 మంది భారతీయులు,208 మంది విదేశీయులు ఉండగా, మరో ముగ్గురు అసోసియేట్ జట్ల ప్లేయర్లు ఉన్నారు. 330 మందిఅన్‌క్యాప్డ్ ఆటగాళ్లుగా 318 మంది భారతీయులు కాగా, 12 మంది విదేశీయులు నమోదు చేసుకున్నారు. ఇక ఈసారి వేలంలోపలు ఫ్రాంచైజీలు తమ జట్లకు కెప్టెన్ల కోసం ఎదురు చూపులు చూస్తున్నాయి. ఈసిరి వేలంలో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. ఇదే మెగా వేలంలో ఆసక్తికరంగా మారనుంది. ఐపీఎల్‌కు సంబంధిం మొత్తం 10 ఫ్రాంచైజీలు ఉండగా, వీటిలో 5 జట్టుకు కెప్టెన్లు ఉండగా, మరో ఐదు జట్లు కెప్టెన్ల కోసం ఎదురు చూస్తున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్లు లేరు. ఇర ఈ సారి మెగా వేలంలో 641 కోట్ల రూపాయలను పణంగా పెట్టనున్నారు. 2022లో జరిగిన మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఫ్రాంచైజీలు 551.7 కోట్లు ఖర్చు చేశాయి. 2014లో 262.6 కోట్ల రూపాయలను వెచ్చించి ప్లేయర్లను కొనుగోలు చేయగా, ఇప్పుడది 641 కోట్ల రూపాయలకు చేరనున్నట్లు అంచనా. ఈ మెగా వేలంలో ఒక్కో ఫ్రాంచైజీకి 120 కోట్ల రూపాయల పర్సు విలువతో ఆటగాళ్ల కొనుగోలుకు వీలుంది. ఇందులో రిటైన్ చేసుకున్న ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము పోను మిగిలిన డబ్బుతో మరికొందరు ప్లేయర్లను కొనుగోలు చేయనున్నాయి. ప్రధానంగా రిటైన్ చేసుకున్న ప్లేయర్లకు పోను అన్ని ఫ్రాంచైజీల కన్నా పంజాబ్ కింగ్స్ పర్సులో ఎక్కువగా 110.5 కోట్ల రూపాయల మేర సొమ్ము ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను కలిగి ఉండొచ్చు. జట్లలో కనీస ఆటగాళ్ల సంఖ్య 18 మంది ఉండగా, మొత్తం 10 జట్లుకు గాను గరిష్టంగా 250 మంది ఉండవచ్చు. ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ తమ జట్లలో 46 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్నాయి. దీంతో ఐపీఎల్ మెగా వేలం సమయంలో గరిష్టంగా మరో 204 మంది స్లాట్‌లను భరీ చేయవచ్చు. ప్రతీ జట్టు గరిష్టంగా 8 మంది విదేశీ ఆటగాళ్లను కలిగి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేలంలో విదేశీ ఆటగాళ్లకు 70 స్లాట్లు ఏర్పాటు చేశారు.

# తాకట్టు రుణం చెల్లింపుల్లోనూ ఇక ఇఎంఐ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలను తీర్చుకోవడం కోసం ఒక్కోసారి బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రుణాలు చాలా సురక్షితమే అయిన ప్పటికీ ప్రస్తుతానికి వీటిని వాయిదాల్లో చెల్లించే సదుపాయం లేదు. అయితే త్వరలోనే బంగారం రుణాలను ఇఎంఐ పద్ధతిలో చెల్లించే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణ మంజూరులో అవకతవకలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇచ్చే సంస్థలు కస్టమర్లకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. అంటే రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత గ్రహీత తీసుకున్న మొత్తం రుణాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. లేదా కాలపరిమితికి ముందే రుణగ్రహీత వద్ద నిధులు అందు బాటులో ఉంటే అప్పటికీ అసలు, వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించి బంగారం విడిపించు కునే సౌలభ్యం ఉంది. అయి తే ఈ రుణాల విషయంలో అవకతవకలు చోటు చేసుకుం టున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ గుర్తించింది. బంగారం విలువను కట్టే విషయంలో లోపాలు, వేలం పాదర్శకంగా లేకపోవడం వంటివి వెలుగుచూశాయి. అంతేకాకుండా వడ్డీ కింద కొంత మొత్తం చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొన సాగించే విధానాన్ని చాలా మంది అవలంబిస్తున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు కూడా నెలవారీ వాయిదాల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆర్‌బిఐ ఇటీవల తమ సర్క్యులర్‌లో వెల్లడించినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు 20 నాటికి దేశంలోని బ్యాంకులు దాదాపు రూ.1.4 లక్షల కోట్ల విలువైన బంగారు రుణాలను మంజూరు చేసినట్లు ఆర్‌బిఐ గణాంకాలు చెబుతు న్నాయి.



# డీప్‌ఫేక్‌పై ఆర్‌బిఐ అలర్ట్

**ముంబై, నవంబరు 19:** డీప్ ఫేక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం కలకలం రేపు తోంది. పెట్టుబడి సలహాలు ఇస్తు న్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆర్బీఐ స్పందించింది. ఇలాంటి విడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదలచేసింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్న ట్లుగా ఉన్న డిప్ ఫేక్ వీడి యోలు సామాజిక మాధ్యమా ల్లో చక్కర్లుకొడుతున్నాయి. ఆర్‌బిఐ ల కొన్ని పెట్టుబడి పథకాలు తీసు కొస్తోందని, ఫలానా పెట్టుబడి పథకంలో మదుపు చేయాలని సూచిస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ వ్యవహారం ఆర్బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించారు. సదరు విడియో లతో ఆర్‌బిఐ ఆ వీడియోలతో ఆర్బీఐ అధికారులకు సంబంధం లేదని, అవన్నీ ఫేక్ అని స్పష్టం చేసింది. ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వ బోదని చేసింది. గతంలో నేష నల్ స్టాక్‌ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఇ) కూడా ఇదే తరహా అడ్వై జరీని జారీ చేసింది. ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్ ఇస్తున్నట్లుగా డిప్‌ఫేక్ వీడియోలు రూపొందించ డంపై ఎన్ఎస్ఈ స్పందించారు. ఇలాంటి ఫేక్, ఎఐ జనరేటెడ్ వీడియోల బారిన పడొద్దని ఇన్వెస్టర్ల కు సూచించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. కొనుగోళ్ల ఉత్సాహంతో ఓ దశలో భారీగా రాణించిన సూచీలు, చివర్లో కొంత అమ్మకాల ఒత్తిడి కారణంగా లాభాలు పరిమితం అయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మళ్లీ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్న సంకేతాలు దీనికి కారణం. ఈ క్రమంలోనే ఇంట్రాడే 23,750 స్థాయిని దాటిన నిఫ్టీ, చివరికి 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. అదేవిధంగా సెన్సెక్స్ ఓ క్రమంలో దాదాపు 1100 పాయింట్లకు పైగా లాభపడి 78,451 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 239పాయింట్ల లాభంతో 77,578.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 64.70 పాయింట్లు లాభపడి 23,518 పాయింట్ల వద్ద నిలి చింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.42గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండ స్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.90 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు మళ్లీ 2600 స్థాయిని దాటి 2633డాలర్ల వద్ద ఉంది.




# ఆఫ్రికా దేశాలకు ఇండియన్ బైకులు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** భారతీయ ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ అనీ (ప్యూర్ ఇ) క్లాడియన్ ఇన్సిస్‌మెంట్ ఎల్‌వెలేసి అనుబంధ సంస్థ కార్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎల్‌వెలిసితో చేతులు కలిపింది ఈ సహ కారంతో కంపెనీ పరిధిని విస్తరిస్తూ మింటల్ అరికన్ ప్రాంతాలకు చెరు వవుతుంది. ప్యూర్ కానీ, ఆర్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుప్యాక్చరింగ్ ఎల్వలేసి సహకారంతో ద్విచక్ర వాహనాల ఏడిపీడీ, విజయాలను చెప్ప డానికి ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగానే కంపెనీ మొదటి ల్యాబ్‌లో 50,000 యూనిట్ల వాహనాలను వేగ వంతం చేస్తుంది. 12 తరువాత నుంచి సంవత్సరానికి 60,000 యూనిట్లను ఎగుమతి చేయ డం జరిగింది. ప్యూర్ ఈవీ పౌండర్ అండ్ సిటింగ్ డైరెక్టర్ నిశాంత్ డెంగర్ భాగస్వామ్యం కేవలం అమ్మకాలను మాత్రమే కాకుండా, ఎలక్ట్రిక్ మోలార్డ్ సైకిళ్లకు డిమాండ్ ఉన్న ప్రాంతాలకు చేరువవ్వడం కూడా. ప్యూర్ ఈవీ ఎగుమతి చేయుచున్న ఎలక్ట్రార్ బైకులలో, శాస్ట్ ఎక్స్ ఉంటాయి. వీటి ప్రారంభ ధరలు వరుసగా రూ.1,19,999 (ఎక్స్ పోరూమ్), రూ.1,49,999 (ఎక్స్ పోరూమ్), ఏస్ట్ ఎలక్ట్రిక్ బైక్ ఒక ఫుల్‌ఛార్జీతో 151. కిమీ రేంజ్ అందిస్తే లాట్రిస్ట్ ఎక్స్ 171కిమీ రేంజ్ లభిస్తుంది. డిజైన్, ఫీచర్స్‌పరంగా ఈ రెండు బైకులు ఉత్తమంగా ఉంటాయి.



# వాణిజ్యం

# సిసిఐ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాం: మెటా

**ముంబై, నవంబరు 19:** వాట్సప్ గోప్యతా విధానానికి సంబంధించి ది కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్ణయంతో ఏకీభవించడం లేదని మాతృసంస్థ మెటా మంగళ వారం ప్రదర్శన. సీసీఐ విధించిన రూ.213 కోట్ల జరిమానా ఆమోదయోగ్యం కాదని. ఒప్పం దం అప్పీలుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ గురించి మెటా స్పందించింది. మేము సీసీఐ నిర్ణయంతో విభేది స్తున్నాం. అప్పీల్‌కు వెళ్లే ఆలోచనలో ఉన్నాం. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా వ్యక్తిగత గోప్యతకు ఎలాంటిభంగం వాటిల్ల లేదు. దీని కారణంగా ఎవరూ వారి ఖాతాలు కోల్పోవడం లేదా డిలీట్ కావడం వంటి సంఘటనలు జరగలేదు అని మెటా ప్రతినిధి తెలిపారు. వాట్సప్ ప్రైవసీ విధానానికి సంబంధించి 2021 ఫిబ్రవరి8న తీసుకొచ్చిన అప్‌డేట్‌లో అనైతిక వ్యాపార విధానాలు అవలంభించినందుకు దాని మాతృసంస్థ మెటాకు సీసీఐ సోమవారం రూ.213 కోట్ల జరిమానా విధించింది. 2016 ఆగస్టు 25 నాటి విధానం ప్రకారం, ఈవిషయంలో తుది నిర్ణయం. అందుకు భిన్నంగా, పోటీ లేకుండా నిర్వహించే ఆచరణకు తీసుకొచ్చి, ఆన్‌లైన్ ప్రకటనల్లో మెటా గుధిపత్యం ప్రదర్శిస్తోందని సీసీఐ ప్రకటించింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా.. నిర్ణయించుకునే హక్కును ఎంపిక చేసుకునేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా సీసీఐ స్పష్టంచేసింది. వాట్సప్‌లో సేకరించిన డేటాను మెటా కంపెనీలతో లేదా మెటా కంపెనీల ఉత్పత్తులతో ప్రకటనల కోసం పంచుకోకుండా చూడాలని ఉంది. ఇక సీసీఐ ఇలాంటి బలమైన వైఖరిని తీసుకోవడం ఇదే మొదటిసారి కాదు. గూగుల్‌లో గూగుల్ పై కూడా ఇలాంటి పెనాల్టీనే విధించింది. గూగుల్ తన ప్లేస్టోర్ ద్వారా పోటీ వ్యతిరేక శిక్షణను అవలంబిస్తోందని, మార్కెట్ గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ జరిమానా విధించిన విషయం తెలిసిందే.

# రూ.2.94 లక్షల కోట్ల అదానీ పెట్టుబడులు

**ముంబై, నవంబరు 19:** పునరుత్పాదక ఇంధన వనరులపై అదానీ గ్రూప్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. వివిధ ప్రాంతాల్లో భారీ సామర్థ్యంతో సోలార్, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై వచ్చే ఐదేళ్లలో 35 బిలియన్ డాలర్లు (రూ.2.94 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నట్లు అదానీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువపాత్ర అనే అంశంపై జరిగిన సీఈవో ప్యానెల్ చర్చలో భాగంగా సాగర్ అదానీ ఈ వివరాలను ఏర్పాటు చేసింది. గుజరాత్‌లోని ఖాబ్డాలో 30,000 మెగావాట్ 5సామర్థ్యాలతో పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాలను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుండడం. ఇంధన స్థిరత్వం, ఇంధన పరివర్తనం విషయం అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడుల్లో ఇది ఒకటి అవుతుందని సాగర్ అదానీ సూచిస్తుంది. మన దగ్గర 500 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. తలసరి వినియోగంలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మనం ఒక వంతు పరిమాణంలోనే ఉన్నాం. వచ్చే 78ఏళ్లలో ప్రపంచ సగటు తలసరి విద్యుత్ వినియోగానికి మరో 1,000వాట్ల సామర్థ్యం అవసరం. చైనా స్థాయికి చేరుకోవాలంటే మరో 1,500 మెగావాట్ల సామర్థ్యం అవసరం.సమాన స్థాయికి చేరుకోవాలంటే మరో 2,500-3,000 మెగావాట్ల సామర్థం అవసరం అవుతుంది అని వివరించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.